


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


**పంజాబ్‌పై హైదరాబాద్ ఘన విజయం..**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 127 | గురువారం 07 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3


## రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు



**కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి**
**మంత్రి సీతక్క డిమాండ్**

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు.



# రైతులకు వేగంగా విత్తన సరఫరా చేయాలి

మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్

పంటలకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా అధిక ఆదాయం

వ్యవసాయ, ఉద్యాన పంటల కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష

2లో

## విద్యలో గాలిలో మేడలు వద్దు గట్టి పునాదే ముద్దు...

పాఠశాల విద్యలో సమస్యలు గుర్తింపు..
సంస్కరణ అమలు
పునాది దశ
అభ్యసనాలు
మెరుగుపరిచేందుకు
ప్రణాళికలు అమలు
జీ-ఎఫ్ఎల్ఎన్, టీఏఆర్ఎల్‌తో
ప్రాథమిక విద్యలోనే
బలమైన పునాది
ప్యాన్సీ విద్యా
విధానాల జోలికి
వెళ్లని మంత్రి లోకేశ్



గాలిలో మేడలు కట్టొద్దు అని హితవు చెప్పే పెద్దలు నేలపై నిలబడమంటారు. సవాళ్లతో కూడిన విద్యాశాఖను చేపట్టిన నారా లోకేశ్ గాలిలో మేడలు కట్టే యంత్రాంగానికి అసలు మన విద్య ఎక్కడుందో చూడండంటూ ఆదేశాలిచ్చారు. విదేశాల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని, విదేశాల్లోనే వరల్డ్ బ్యాంకులో

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ



ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు
రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత

## తమిళ రాజకీయాల్లో కొత్త ట్విస్ట్!

విజయ్‌కు పోటీగా డీఎంకే, అన్నాడీఎంకే కలుస్తాయా?



డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పొత్తు కోసం చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం
రెండు పార్టీలు కలిసినా, ప్రభుత్వ ఏర్పాటుకు చిన్న పార్టీల సహకారం తప్పనిసరి
అన్నాడీఎంకేతో కలవబోమన్న డీఎంకే నాయకుడు



# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్
ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్
ఫ్యూచర్ సిటీ కారిడార్
కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు
సీఎం రేవంత్ రెడ్డి వినతి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు.

## విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్



118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి
మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన
పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం
గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ
ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత

టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతామని స్పష్టం చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది.

## ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచా
95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం
రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



## సీఎం పదవికి రాజీనామా చేసిన హిమంత బిశ్వ శర్మ

అసోం ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం
మే 11న కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారం
అప్పటి వరకు తాత్కాలిక సీఎంగా వ్యవహరించనున్న హిమంత



## ఇరాన్ సహకరించకుంటే మళ్లీ బాంబుదాడులు మొదలవుతాయి:

ఇరాన్ ఒప్పందం కుదుర్చుకుంటే ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ముగిసిపోతుందన్న ట్రంప్
ఇరాన్ సహా అందరికీ హార్ముజ్ జలసంధి తెరుచుకుంటుందని వెల్లడి
లేదంటే గతంలో కంటే భీకరస్థాయిలో బాంబు దాడులు ఉంటాయన్న ట్రంప్



# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

## ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్ల ను ఏర్పాటు చేశామని... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# సీఎం పదవికి రాజీనామా చేసిన హిమంత బిశ్వ శర్మ

అసోం రాజకీయాల్లో నూతన ప్రభుత్వ ఏర్పాటు దిశగా కీలక అడుగు పడింది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తన పదవికి రాజీనామా చేశారు. అసోం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తన కేబినెట్ సహచరులతో కలిసి గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యను కలిశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు అందజేయగా, ఆయన దానిని ఆమోదించారు. అయితే, కొత్త ప్రభుత్వం కొలువుదీరే వరకు తాత్కాలిక ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించాలని గవర్నర్ ఆయనను కోరారు. 126 స్థానాలున్న అసోం అసెంబ్లీలో బీజేపీ కూటమి ఏకంగా 102 స్థానాలను కైవసం చేసుకుని రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. రాజీనామా అనంతరం లోక్ భవన్ వెలుపల మీడియాతో మాట్లాడిన హిమంత బిశ్వ శర్మ, ఈ చారిత్రాత్మక విజయం తర్వాత కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమం మే 11 తర్వాత ఉంటుందని వెల్లడించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర పరిశీలకుల సమక్షంలో త్వరలోనే జరగబోయే బీజేపీ శాసనసభ పక్ష సమావేశంలో కొత్త ముఖ్యమంత్రిని అధికారికంగా ఎంపిక చేయనున్నారు. అసోంలో వరుసగా మూడోసారి బీజేపీ అధికారాన్ని చేపట్టబోతుండటంతో అటు పార్టీ వర్గాల్లో, ఇటు ప్రజల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఇరాన్ సహకరించకుంటే మళ్లీ బాంబుదాడులు మొదలవుతాయి:

ఒప్పందానికి ఇరాన్ సహకరిస్తే హర్మూజ్ జలసంధి తెరుచుకుని అంతా ప్రశాంతంగా ఉంటుందని, లేదంటే మళ్లీ బాంబు దాడులు మొదలవుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకుంటే ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ముగిసిపోతుందని అన్నారు. అప్పుడు ఇరాన్ సహా అందరికీ హర్మూజ్ జలసంధి తెరుచుకుంటుందని పేర్కొన్నారు.ఇరాన్ నుంచి సహకారం లేకుంటే మునుపటి కంటే భీకరస్థాయిలో, మరింత తీవ్రతతో బాంబు దాడులు ఉంటాయని హెచ్చరించారు. యుద్ధం ముగింపు దిశగా ఒప్పందం కుదిరే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. యుద్ధాన్ని ముగించేందుకు, మరింత వివరణాత్మక అణు చర్చల కోసం ఫ్రేమ్ వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు రెండు దేశాలు ఓ ఒప్పందానికి చేరువవుతున్నాయంటూ అమెరికా మీడియా సంస్థ ఒకటి తెలిపింది. అణు కార్యక్రమాల తాత్కాలిక నిషేధానికి ఇరాన్ ముందుకు రావడం, హర్మూజ్ జలసంధిలో ఆంక్షలు ఎత్తివేయడం, ఇరాన్‌కు చెందిన నిధుల విడుదలకు అమెరికా అంగీకరించడం వంటివి ఈ ఒప్పందంలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్ ను భారత ప్రభుత్వం ? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం

గాలి వాన బీభత్సం సృష్టించడంతో జన జనజీవనం అతల కుతలమైంది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి గాలి వాన బీభత్సం సృష్టించడంతో చేతికి వచ్చిన వరి పంట నేల వాలింది. విద్యుత్ స్తంభాలు గాలివానకు కుప్పకూలాయి. రాత్రి నుంచి ఇప్పటివరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. భారీ గాలివాన రావడంతో కొత్తపల్లి,టేంకంపేట, రాంసాగర్ గ్రామాలకు వెళ్లే రహదారిపై భారీ వృక్షాలు రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 11కేవి విద్యుత్తు స్తంభాలు గాలివానకు కిందపడి పోవడంతో పెను ప్రమాదం తప్పింది. మండల కేంద్రంలో గాలివానకు రేకుల షెడ్లు ఎగిరి రోడ్డుపై పడ్డాయి.

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా ఈనెల 7వ తేదీన విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవికే వర్గాలు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# తమిళ రాజకీయాల్లో కొత్త ట్విస్ట్!

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త ట్విస్ట్! బద్ద రాజకీయ శత్రువులైన డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పొత్తు కోసం చర్చలు జరుగుతున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే ఈ ప్రచారాన్ని డీఎంకే పార్టీ కొట్టి వేయడం గమనార్హం. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ టీవీకే పార్టీ 108 స్థానాలు గెలిచి, మేజిక్ ఫిగర్‌కు 10 సీట్ల దూరంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ (5) మద్దతిచ్చినప్పటికీ విజయ్‌కి బలం సరిపోలేదు. దీంతో విజయ్ ప్రమాణ స్వీకారం వాయిదా పడినట్లు కూడా వార్తలు వచ్చాయి.ఈ సమయంలో ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. తమకు తగినంత సంఖ్యాబలం ఉందని డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు గవర్నర్‌కు సంకేతాలు కూడా పంపించినట్లు వార్తలు వస్తున్నాయి. చర్చలు జరిగాయని అన్నాడీఎంకే వర్గాలు ధృవీకరించాయని, కానీ ఫలితం ఏమిటనేది తెలియరాలేదని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే 59, అన్నాడీఎంకే 47 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే ఈ రెండు పార్టీలు కలిసినా (106 స్థానాలు) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన సంఖ్యా బలం ఉండదు. ఈ కూటమికి వీసీకే వంటి చిన్న పార్టీల మద్దతు అవసరం. అయితే అన్నాడీఎంకేతో తమకు ఎలాంటి పొత్తు ఉండబోదని డీఎంకే అధికార ప్రతినిధి ఎ.శరవణన్ తెలిపారు.

# రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు

కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు.ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య – ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాధ్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. . రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు? ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

# మమతా బెనర్జీ అహంకారం !

ప్రజాస్వామ్యంలో నిరంకుశంగా ఉంటామంటే కుదరదు. ప్రజలు ఎన్నుకుంటే నేతలు..లేదంటే అంతే సంగతులు. భారత ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజ్యాంగ బద్దంగా ఉండాల్సిందే. కాదూకూడదంటే... కుదరదు. ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి..ఫలితాలు కూడా వచ్చేశాయి, బెంగాల్లో బిజెపి అధికారం చేపట్టబోతోంది. తమిళనాడులో నటుడు విజయ్ స్థాపించిన టివికె పార్టీ అధికారం దక్కించు కుంది. ఇంతవరకు ఇవే పెద్ద మార్పులు. కేరళలో ఎల్‌డిఎఫ్ స్థానంలో యూడిఎఫ్ అధికారం కైవసం చేసుకుంది. అసోం, పాండిచ్చేరిల్లో పాత ప్రభుత్వాలే కొత్తగా కొలువుదీర బోతున్నాయి. ఈ క్రమంలో బెంగాల్లో గత పదేహేనేళ్ల మమతా బెనర్జీ పాలనలో అనేక అరాచకాలను చూశాం. తానూ బంగ్లాదేశ్‌లో లాగా ఓ దేశానికి రాణిని అని భ్రమిశారు. అడ్డూ అదుపులేకుండా ఆరాచకాలకు తెలేపారు. చొరబాటుదార్లకు గేట్లు తెరిచారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇచ్చి వారిని పర్మినెంట్‌గా ఓటర్లను చేశారు. కానీ సర్ ప్రక్రియతో ఆమె ఆటలు సాగలేదు. అలాగే ఆమె తీరుతో ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఓట్ల రూపంలో తమ తీర్పును తెలిపారు. 95 శాతం మంది, అందులో మహిళల క్యూలు కట్టి మమతను ఓడించారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన మమతా బెనర్జీ తాను ఓడిపోలేదని, రాజీనామా చేయలనని, బిజెపి వందసీట్లు చోరీ చేసిందని దగుల్బాజీ మాటలు మాట్లాడారు. అసోం, బెంగాల్లో ఓట్ చోరీ జరిగిందని రాహుల్ కూడ వంతపాడారు. మరి తమిళనాడు, కేరళలో ఓట్ చోరీ ఎదుకు జరగలేదో రాహుల్ చెప్పాలి. రాహుల్ ఓట్ చోరీ పేరుతో ఇంకా నాటకాలు ఆడితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. విపక్షనేత కూడా మతిభ్రమించి మాట్లాడడం అలవాటు చేసుకున్నారు. మమత బెనర్జీ తాను ఇండియాలో ఉన్న వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశానని అనుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లాగా తనది కూడా స్వతంత్ర రాజ్యం అనుకుంటున్నారు. అందుకే రాజ్యంగం విలువ తెలియకుండా మాట్లాడుతున్నారు .ఆ రాజ్యంగమే ఆమెను 15 ఏళ్లపాటు సిఎంగా మోసిందని గుర్తించడం లేదు. ఓటమితో మమతలో అసహనం పెరిగింది. ఏం మాట్లాడాలో తెలియడం లేదు. రాహుల్ ఓట్‌చోరీని సీట్ల చోరీతో పోల్చి మాట్లాడారు.

# రైతులకు వేగంగా విత్తన సరఫరా చేయాలి:

ఈ ఏడాది మే 15 నుంచే రైతులకు సాగునీరు అందించనున్న దృష్ట్యా రాష్ట్రంలో వేగంగా విత్తన సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయ శాఖకు దిశానిర్దేశం చేశారు. విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో బుధవారం రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్ పామ్ తదితర పంటల కొనుగోళ్లపై ముఖ్యమంత్రి వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షకు మంత్రి కె. అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు దక్కేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుకు లాభసాటిగా ఉండేలా నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు.మరిన్ని పంటలను ప్రకృతి సేద్యం విధానంలో సాగు చేస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సేంద్రీయ సాగుకు కంపోస్టు ఎరువును సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి వస్తుందని అధికారులు వివరించారు. మొక్క జొన్న సహా ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. అరటి, ఆయిల్ పామ్, మిర్చి, కోకో లాంటి పంటలకు సంబంధించి ధరల సమస్య లేదని రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీజన్ కంటే ముందే రాష్ట్రంలోని నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వచ్చే పంట సీజన్ కు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. నాఫెడ్ నుంచి మినుములు ఇతర వాణిజ్య పంటల్ని కొనుగోలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. పీఎండీఎస్ పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకం పై కేంద్రంతో మాట్లాడాలని వారికి సూచించారు. మదనపల్లె లో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి అన్నారు.

# విద్యలో గాలిలో మేడలు వద్దు గట్టి పునాదే ముద్దు...

ఉన్నత ఉద్యోగం చేసిన లోకేశ్ విద్యాశాఖలో ఫ్యాన్సీ విదేశీ విద్యావిధానాలు అమలు చేయాలని యత్నించలేదు. గత పాలకుల మాదిరిగా టోఫెల్, ఐబీ అంటూ నేల విడిచి సాము చేయలేదు. నేషనల్ అచీవ్ మెంట్ సర్వే, యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ నివేదికల మేరకు కనీస అభ్యసనా సామర్థ్యాలు విద్యార్థుల్లో లేవని గుర్తించారు. ఇవి పెంపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

**దేశంలోనే తొలిసారిగా .గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్** భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 38391 ప్రాథమిక పాఠశాలల్లో గ్యారెంటీడ్ ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ (జీ-ఎఫ్ఎల్ఎన్) అమలు ఆరంభించారు. ప్రతీ విద్యార్థికి బలమైన పునాది అభ్యసనాలు ఒత్తిడితో కాదు, ఉల్లాసంతో, ఆటపాటలతో మొదలవ్వాలి. అందుకే మన ప్రభుత్వ పాఠశాలల్లో 1, 2 తరగతుల విద్యార్థుల కోసం గ్యారెంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (జీ-ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. మన ప్రాథమిక పాఠశాలల్లోకి అడుగుపెడితే, విద్యార్థులు పుస్తకాల్లోని అంశాలను బట్టీ పట్టడం కాకుండా, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్, ఎడ్యుటైన్‌మెంట్ యాక్టివిటీస్ వంటి, బాలా ఫీచర్స్ వంటి బోధన ద్వారా ఎంతో సరదాగా, ఆహ్లాదకరంగా, ఆనందంగా, ఆడుతూ పాడుతూ నేర్చుతున్నారు. చిత్రాల ద్వారా అక్షరాలు నేర్చుకోవడం, ఆటల ద్వారా అంకెలు లెక్కించడం వంటి పద్ధతుల ద్వారా తెలుగు, ఇంగ్లీష్ భాషలను బోధిస్తున్నారు. జ్ఞానజ్యోతి, జ్ఞానప్రకాశ్ వంటి మాడ్యూల్స్ ద్వారా ప్రతి అక్షరాన్ని, ప్రతి శబ్దాన్ని అనుభూతి చెందుతూ విద్యార్థులు నేర్చుకుంటున్నారు. పెద్ద తరగతులకు వెళ్ళే వరకు వేచిచూడకుండా, మొదటి నుండే పునాదిని బలంగా నిర్మించడం గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ప్రత్యేకత. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలకు అనుగుణంగా, వారి స్థాయిని అంచనా వేసి తదనుగుణంగా పాఠ్య ప్రణాళిక సిద్ధంచేశారు. రెగ్యులర్ క్లాసులు పూర్తయిన తరువాత మధ్యాహ్నం 1 గంట నుంచీ 3.30 వరకూ రెమెడియల్ సెషన్స్ కొనసాగిస్తున్నారు.

**సులభతర బోధనకు, బోధనాభ్యసన సామగ్రి పంపిణీ** ఆంధ్రప్రదేశ్‌లో గ్యారెంటీడ్ ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్ర శిక్ష పాఠశాలలకు, విద్యార్థులకు వివిధ రకాల బోధనా సామగ్రిని (టీఎల్ఎస్) అందజేశాయి. 2025-26 విద్యా సంవత్సరంలో సరఫరా చేసిన వస్తువుల వివరాలు ఇక్కడ ఉన్నాయి:

**అభ్యాస కిట్లు (లర్నింగ్ కిట్స్)** 1. జాదూయ్ పిటారా: ఇది ఆటల ద్వారా నేర్చుకోవడానికి రూపొందించిన ఒక మ్యాజిక్ బాక్స్ వంటి కిట్. ఇందులో ఆటబొమ్మలు, పజిల్స్, ఫ్లాష్ కార్డ్‌లు, కృత్యాధార బోధన కోసం అవసరమైన 62 వస్తువులు ఉంటాయి. ఇది రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12,000 పాఠశాలలకు అందించబడింది. 2. ఎఫ్.ఎల్.ఎన్ లెర్నింగ్ కిట్లు: స్కూల్ కాంప్లెక్స్ ద్వారా మిగిలిన 26391 పాఠశాలలకు పంపిణీ చేశారు. ప్రాథమిక విద్యార్థుల్లో భాషా, గణిత సామర్థ్యాలను పెంచడానికి ఇవి ఉపయోగపడతాయి. 3. ఎఫ్.ఎల్.ఎన్ ప్రింట్ రీచ్ మెటీరియల్: పాఠశాలల్లోని తరగతి గదులను అభ్యసన కేంద్రాలుగా మార్చడంలో ప్రింట్ రీచ్ మెటీరియల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది విద్యార్థులు తమ చుట్టూ ఉన్న వాతావరణం ద్వారా సహజంగా భాషను, అక్షరాలను నేర్చుకోవడానికి తోడ్పడుతుంది. ఎఫ్.ఎల్.ఎన్ అమలులో భాగంగా వర్ణమాల, గుణింతాలు, సంఖ్యలు, కీలక పదాల చార్టులు, నిత్యం కొత్త పదాలను ప్రదర్శించే వర్డ్ వాల్, బొమ్మల కథల పుస్తకాలు, ఫ్లాష్ కార్డ్స్ కలిగిన రీడింగ్ కార్నర్స్, తరగతి గదిలోని వస్తువులకు బైలింగువల్ లేబులింగ్, విద్యార్థుల సృజనాత్మకతను చాటే వర్క్ డిస్ ప్లే, బొమ్మలతో కూడిన సూచన బోర్డులను ప్రభుత్వం అందించింది. ఈ మెటీరియల్ ద్వారా విద్యార్థులు ఖాళీ సమయంలో కూడా నిరంతరం నేర్చుకుంటూ, చదువు పట్ల భయాన్ని వీడి పఠనాసక్తిని పెంపొందించుకుంటారు. 4. బీఏఎల్ఏ ఫీచర్లు: పాఠశాల భవనాన్ని కేవలం నాలుగు గోడల నిర్మాణంగా కాకుండా, ఒక సజీవ బోధనా సాధనంగా మార్చడమే బీఏఎల్ఏ యొక్క అసలు ఉద్దేశం. ఈ విధానం విద్యార్థుల విభిన్న అభ్యసన శైలులకు అనుగుణంగా ఉంటూ, చూసి నేర్చుకునే వారికి ఆకర్షణీయమైన చిత్రాలను, చేసి నేర్చుకునే వారికి నేలపై ఇంటరాక్టివ్ ఆటలను అందిస్తుంది. దీనివల్ల నెమ్మదిగా నేర్చుకునే పిల్లలు సైతం ఎలాంటి ఒత్తిడి లేకుండా విషయాలను సులభంగా అవగాహన చేసుకుంటారు. గోడలపై ఉండే సైన్స్ రేఖాచిత్రాలు లేదా స్థానిక మ్యాపులు పిల్లల్లో చక్కని జిజ్ఞాసను రేకెత్తించి, పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా స్వతంత్రంగా ఆలోచించేలా ప్రేరేపిస్తాయి. చదువును నిజ జీవితంతో, స్థానిక సంస్కృతితో అనుసంధానించడం ద్వారా అభ్యసనం మరింత అర్థవంతంగా మారుతుంది.

5. చైల్డ్ ఫ్రెండ్లీ ఫర్నిచర్: కొన్ని ఎంపిక చేసిన పాఠశాలలకు విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చుని కృత్యాలు చేయడానికి అనువైన ఫర్నిచర్ ఇచ్చారు.6. అవుట్ డోర్ ప్లే మెటీరియల్: శారీరక వికాసం, ఆటల ద్వారా అభ్యసనానికి కావాల్సిన వస్తువులను సరఫరా చేశారు.

**వర్క్ బుక్స్, మెటీరియల్ (75 రోజుల యాక్షన్ ప్లాన్)** గ్యారెంటీడ్ ఎఫ్.ఎల్.ఎన్. కోసం ప్రత్యేకంగా రూపొందించిన 75 రోజుల యాక్షన్ ప్లాన్ బుక్స్ అందించారు. స్థాయిల వారీ పుస్తకాలు: విద్యార్థుల స్థాయిని బట్టి స్ట్రీమ్ (ౡతీమ్ఖఎ), మౌంటైన్ (వీశీబత్ఖఅఅ), స్కై (ానిఎ) అనే మూడు స్థాయిలలో విడివిడిగా యాక్టివిటీ షీట్లు, మెటీరియల్ ఇచ్చారు. ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్స్: 1 & 2 తరగతులకు ఒకటి, 3 నుండి 5 తరగతులకు మరొకటి చొప్పున టీచర్లకు గైడ్ బుక్స్ అందజేశారు.

**డిజిటల్, సాంకేతిక పరికరాలు**స్మార్ట్ టీవీలు & ఐఎఫ్‌పీ ప్యానెల్స్: తరగతి గదుల్లో ఆడియో-విజువల్ బోధన కోసం వీటిని ఉపయోగిస్తున్నారు. క్యూఆర్ కోడ్‌లు: పాఠ్యపుస్తకాల్లో, ఎఫ్.ఎల్.ఎన్ మెటీరియల్‌లో ఉన్న క్యూఆర్ కోడ్‌ల ద్వారా డిజిటల్ పాఠాలను చూసే వెసులుబాటు కల్పించారు. క్యూఆర్ఎఫ్ యాప్: విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని అంచనా వేయడానికి, డేటాను రికార్డ్ చేయడానికి ఉపాధ్యాయులకు ఈ యాప్ అందుబాటులో ఉంది. ఇవన్నీ విద్యార్థులు కేవలం బట్టీ పట్టకుండా, కృత్యాధార పద్ధతిలో భాషను, గణితాన్ని అర్థం చేసుకోవడానికి దోహదపడతాయి. తద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మౌఖిక భాషా అభివృద్ధి(ఓరల్ లాంగ్వేజ్ డెవలప్‌మెంట్), అక్షరాలను గుర్తించి చదవడం, ధారాళంగా చదవడం, అవగాహనతో చదవడం, రాత నైపుణ్యం, నంబర్ సెన్స్ & బేసిక్ ఆపరేషన్స్ (సంఖ్యా జ్ఞానం, మౌలిక గణితం వంటివి నేర్చుకోవడానికి సులభతరమవుతుంది.

**టీచింగ్ ఎట్ రైట్ లెవల్ (టీఏఆర్ఎల్)**రాష్ట్రంలో ఉన్న అన్ని 3, 4, 5 తరగతుల విద్యార్థుల కోసం టీచింగ్ ఎట్ రైట్ లెవల్, కార్యక్రమం ద్వారా జీ-ఎఫ్ఎల్ఎన్ అనుసంధానంతో పిల్లల సామర్థ్యం మేరకే బోధన చేస్తున్నారు. మొత్తం ప్రాథమిక పాఠశాలలకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్స్ అందజేశారు.

**9వ తరగతికి రెడీనెస్ ప్రోగ్రాం** పదో తరగతికి చేరే తొమ్మిదో తరగతి విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా సెకండరీ, హైస్కూళ్లలో రెడీనెస్ ప్రోగ్రాం అమలు చేస్తున్నారు. పదో తరగతికి 9వ తరగతి నుంచే విద్యార్థులను సిద్ధం చేసే ఒత్తిడిలేని స్నేహపూర్వక విద్యాబోధనతో రెడీనెస్ ప్రోగ్రాం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోంది.

**10వ తరగతికి 100 డేస్ యాక్షన్ ప్లాన్** పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు '100-రోజుల కార్యాచరణ ప్రణాళికను మంత్రి నారా లోకేశ్ అమలు చేశారు. 2025 డిసెంబర్ 6 నుంచి 2026 మార్చి 15 వరకు పకడ్బందీగా అమలు చేసిన ఈ ప్రణాళికలో, విద్యార్థులపై ఒత్తిడి లేకుండా 46 స్లిప్ టెస్టులు నిర్వహించారు. ఈ మార్కులను 'లీప్' మొబైల్ యాప్‌లో నమోదు చేసి, ప్రతిరోజూ 6 డ్యాష్‌బోర్డ్‌ల ద్వారా విశ్లేషించారు. స్లిప్ టెస్టులలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వారిని 'షైనింగ్ స్టార్స్', 'రైజింగ్ స్టార్స్'గా గుర్తించారు.

# నంద్యాలలో ఘనంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ భూమి పూజ





### మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి మరియు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గీతా జయసూర్య పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండేలా శాశ్వత భవన నిర్మాణం

**నంద్యాల సిటీ బ్యూరో మే 06 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మరో కీలక అడుగు పడింది. నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీప ప్రాంగణంలో పార్టీ జిల్లా కార్యాలయ నిర్మాణానికి బుధవారం మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి , నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గీతా జయసూర్య, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, పునాది రాయి వేశారు. అనంతరం సర్వమత ప్రార్థనను నిర్వహించారు.. ఈ ప్రార్థన లో పాల్గొన్న ముస్లిం, క్రిస్టియన్ ,హిందూ మత పెద్దలకు నూతన వస్త్రాలు మంత్రులు , ఎమ్మెల్యేలు అందజేశారు ఈ సందర్భంగా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి మరియు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుండి పార్టీకి ఒక శాశ్వత భవనం లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని . ఈ నూతన కార్యాలయ నిర్మాణంతో ఆ లోటు తీరపోతుందన్నారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఇది ఒక వేదికగా నిలుస్తుందని . ఇకపై పార్టీకి సంబంధించిన అన్ని రాజకీయ కార్యకలాపాలు, సమీక్షా సమావేశాలు మరియు ప్రజల సమస్యల పరిష్కార వేదికగా ఈ భవనం సేవలందిస్తుందని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల కార్యకర్తలకు సమన్వయ కేంద్రంగా ఈ కార్యాలయం పనిచేస్తుందని అన్నారు . అత్యాధునిక వసతులతో కూడిన ఈ భవనాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మార్గదర్శకత్వంలో జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి ఈ శాశ్వత కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు.

ఈ భవనం రెండు అంతస్తుల్లో సుమారు 16,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడుతూ ,విశాలమైన మీటింగ్ హాల్స్,గ్రీవెన్స్ హాల్,ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక గదులు,వసతి సదుపాయాలు,,కిచెన్,డైనింగ్ హాల్ వంటి ఆధునికసౌకర్యలతో ఏర్పాటు చేయనున్నారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయం 8 నెలల్లో అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ఈ భూమి పూజ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు ధర్మవరం సుబ్బారెడ్డి, పార్వతమ్మ, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్,సీనియర్ న్యాయవాది తాతిరెడ్డితులసి రెడ్డి, మునియార్ ఖలీల్, ఉప్పరి సురేష్ కుమార్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, సెంట్రల్ ఫుడ్ కమిటీ మెంబర్ విశ్వనాథరెడ్డి,ఎవీఆర్ ప్రసాద్,మాజీ కౌన్సిలర్ రవి, స్థానిక పార్టీ నాయకులు, మార్కెట్ నేతలు పాల్గొన్నారు.





# పాలీసెట్ ఫలితాలలో మేఘనా కోచింగ్ సెంటర్ ప్రభంజనం



**నంద్యాల ప్రతినిధి. మే 06. (నంది పత్రిక ):**2026– పాలీసెట్ ఫలితాలలో మేఘనా కోచింగ్ సెంటర్ ప్రభంజనం సృష్టించింది. కోచింగ్ సెంటర్ డైరెక్టర్. సి అర్ జయ సింహా రెడ్డి తెలిపారు.మేఘన కోచింగ్ సెంటర్ నుంచి 196 మంది విద్యార్థులు కోచింగ్ తీసుకోగా 191 మంది విద్యార్థులు అర్హత సాధించారు, 99% మంది విద్యార్థులు పాలీసెట్ అర్హత సాధించారు, కే సురేష్ కుమార్ 120 మార్కుల గాను 113 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 658 ర్యాంక్ సాధించాడు, అదేవిధంగా శ్రీవల్లి 120 మార్కుల గాను 90 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 5798 ర్యాంక్ మోహన్ గౌడ్ 120 మార్కుల గాను 87 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 6739 ర్యాంక్..... భార్గవ్ రెడ్డి 120 మార్కుల గాను 82 మార్కులు సాధించి స్టేట్ లెవెల్ లో 9293 ర్యాంక్ , ఇదేవిధంగా 5000 లోపు 10 మంది విద్యార్థులు 10 వేల లోపు 23 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం జరిగింద న్నారు, ఈ ర్యాంకులు సాధించడానికి కృషిచేసిన మా అధ్యాపక బృందమైన శివ సార్ కి, విష్ణు కి, జమాల్ కి, వంశి కి, విజయకి, నరేష్ కి , కోచింగ్ సెంటర్ డైరెక్టర్. సి అర్ జయ సింహారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## మహిళా బిల్లు ఓడించామని సంబరాలు చేసుకున్న పార్టీలకు ఓటు అనే చెప్పుతో బుద్ధిచెప్పారు.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల సిటీ బ్యూరో మే 6 ( నంది పత్రిక )** పార్లమెంట్ లో మహిళా బిల్లు ఓడించామని సంబరాలు చేసుకున్న డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు అనే చెప్పుతో కొట్టి ఓడించి మహిళలే బుద్ధి చెప్పారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డు ఆవరణలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం నిర్మాణంకు ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెడితే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకూడదు అన్న దురుద్దేశ్యంతో కాంగ్రెస్, వాటి అనుబంధ కూటమి డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో తీవ్రంగా వ్యతిరేకించి బిల్లు ఓడిపోవడానికి కారణం అయ్యాయని, మహిళా బిల్లు ఓడించామని పార్లమెంట్ లోనే సంబరాలు చేసుకున్న కాంగ్రెస్, డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలకు ఆనాడే చెప్పాను మీకు తగిన గుణపాఠం తప్పదని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు ఓటు అనే చెప్పుతో కొట్టి ఓడించి బుద్ధి చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. రాబోవు ఆరు నెలల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టి ఆమోదం పొంది మహిళలకు ఇచ్చిన హామీ మేరకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న ధీమా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు.

# కళారాధన సేవలు ప్రశంసనీయం: మంత్రి ఫరూక్.





### "కళా సాధన" లలిత కళల వేసవి శిక్షణ శిబిరం కరపత్రాలు ఆవిష్కరించిన మంత్రి ఫరూక్

### 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న కార్యక్రమం: కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు

### 300 మంది పైగా విద్యార్థులకు నెల రోజులు లలిత కళల ఉచిత శిక్షణ శిబిరం: కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ

### డాక్టర్ రవి కృష్ణ కళా సేవలను అభినందించి శాలువతో సత్కరించిన మంత్రి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో మే 6 ( నంది పత్రిక )** కళారాధన సాంస్కృతిక సంస్థ ప్రతిఏటా మే నెలలో కళా సాధన పేరిట నిర్వహించే ఉచిత లలిత కళల శిక్షణ శిబిరం కరపత్రాలు, పోస్టర్స్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కళారాధన సాంస్కృతిక సంస్థ గత 25 సంవత్సరాలుగా విద్యార్థులకు వేసవిలో ఉచితంగా లలిత కళలలో శిక్షణ ఇవ్వడమే కాకుండా వారితో ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నారని,ఆగస్టులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని వేలాది విద్యార్థులకు అనేక అంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని గుర్తిస్తున్నారని, అనేక పద్య, సాంఘిక, బాలల నాటకాలు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వ నంది ఉత్సవాలలో, రాష్ట్రవ్యాప్తంగా పరిషత్తులలో ప్రదర్శించి వందలాది బహుమతులు తీసుకువచ్చి నంద్యాల కళా వైభవాన్ని రాష్ట్ర, దేశవ్యాప్తంగా తీసుకువెళ్లారని ప్రశంసించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నెలరోజుల ఉచిత శిక్షణ తర్వాత జూన్ రెండవ తేదీ ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్లో శిక్షణ పొందిన వారి చేత ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ డాక్టర్ రవి కృష్ణ కళా రంగానికి చేస్తున్న సేవలను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,ఐఎంఏ మహిళ విభాగం వైద్యులు డాక్టర్ మాధవి, డాక్టర్ వసుధ ,డాక్టర్ నర్మద,డాక్టర్ శైలజ, డాక్టర్ లలిత, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శులు అన్నెం శ్రీనివాసరెడ్డి, రంగనాథ్, సాహితీ విభాగం కార్యదర్శి డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు, శిక్షణ శిబిరం కోచ్ లు శివకుమార్, నాగేంద్ర, మజీద్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నందవరం మోడల్ స్కూల్ విద్యార్థికి డీ.ఈ.ఓ అభినందనలు

**మర్రిపాడు మే 6నంది పత్రిక :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యున్నత ప్రతిభ కనపరిచిన నందవరం మోడల్ స్కూల్ విద్యార్థి పి.గోవర్ధన్ ను జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా సత్కరించడం జరిగిందని నందవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవర్ధన్ 593 మార్కులతో మండల ప్రథమ స్థానంతో పాటు,ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఆత్మకూరు డివిజన్ లో ద్వితీయ స్థానం,నెల్లూరు జిల్లాలో తృతీయ స్థానం,మోడల్ స్కూల్ మేనేజ్మెంట్ లో రాష్ట్రంలో ద్వితీయ స్థానం సాధించినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి అభినందనలు తెలియజేసినట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డివిజనల్ విద్యాశాఖ అధికారి జానకిరామ్,మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారి తిరుపతయ్య,నందవరం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు శివకుమార్,నెల్సన్,రమేష్,షకీలా భాను,విద్యార్థి తల్లి అంజలి పాల్గొన్నారు.



# తమిళనాడు అసెంబ్లీ రద్దు

తమిళనాడులో టీవికే ప్రభుత్వం ఏర్పాటుపై ఓవైపు సస్పెన్స్ కొనసాగుతుండగా, మరోవైపు తమిళనాడు 16వ శాసనసభ (2021–26)ను గవర్నర్ రాజేంద్ర ఆర్లేకల్ బుధవారంనాడు రద్దు చేశారు. ఈనెల 5 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. బలనిరూపణకు అవసరమైన మద్దతు లేఖలు అందించని కారణంగా విజయ్ పార్టీని కూడా గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించలేదు. దీంతో నేటి విజయ్ ప్రమాణం రద్దయ్యింది. మరోవైపు డిఎంకె పార్టీలు అనూహ్యంగా రంగంలోకి దిగాయి. కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు చర్చలు మొదలు పెట్టినట్లు సమాచారం. దీంతో వారి బలం 120కి ఉన్నట్లుగా సామాచరం. ఇందులో కాంగ్రెస్, బిజెపిలను దూరం పెట్టాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. మరోవైపు ఈనెల 7న ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజయ్ సారథ్యంలోని టీవీకే ఆలోచనగా ఉంది. ఇందుకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ప్రమాణస్వీకారం మరింత జాప్యమయ్యే అవకాశం ఉంది. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను విజయ్ కలిశారు. కాంగ్రెస్ ఇచ్చిన మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి కోరారు. అయితే విజయ్ చూపిన సంఖ్యాబలంతో గవర్నర్ సంతృప్తి చెందలేదు. ప్రభుత్వం ఏర్పాటు టీవీకేకు తగినంత సంఖ్యాబలం లేదని భావించిన గవర్నర్ 118 మంది సభ్యులు సమకూరిన తర్వాత రావాలని సూచించినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఎన్నికల్లో టీవీకే 108 చోట్ల గెలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది సభ్యుల బలం సంపాదించలేకపోయింది. డీఎంకేతో పొత్తులో భాగంగా 5 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ విజయ్‌కు మద్దతు ప్రకటించింది. విజయ్ గెలిచిన రెండు సీట్లలో ఒక సీటును మినహాయిస్తే టీవీకే సంఖ్యాబలం 112కు చేరుకుంది.

# భూమిపై సర్వహక్కులు రెవిన్యూ శాఖవే!

**డి డబ్ల్యు ఆర్ ఓ శంకర రెడ్డి**



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 6 :** భూములపై సర్వహక్కులు రెవెన్యూ శాఖవేనని జిల్లా నీటి వనరుల శాఖ అధికారి శంకర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలోని కొత్తచెరువును శంకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా చెరువు పరిసరాలను శంకర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువు ఆక్రమణలకు గురైన విషయాన్ని ఆయన గుర్తించారు. చెరువు విస్తీర్ణం దాదాపు 32 ఎకరాలు ఉండగా, అందులో 22 ఎకరాలు ఆక్రమణలకు గురి అయిన విషయం అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో గత ఏడాది జనవరి నెలలో మైనర్ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. నోటీసులు ఇచ్చిన స్వల్ప వ్యవధిలోనే ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణల నుండి తొలగిపోవాలని లేనిపక్షంలో శాఖపరంగా చర్యలు తీసుకుంటామని అధికారులు అప్పట్లో హెచ్చరించారు. ఆక్రమణలు తొలగిపోతే భవిష్యత్తులో చెరువులో సాగునీరు పుష్కలంగా ఉండటం తోపాటు తమ పొలాలకు పుష్కలంగా నీరు లభిస్తుందని రైతులు భావించారు. దీనికి తోడు చెరువులకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీలను, కాలువలో పనులు చేపట్టడం జరుగుతుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అప్పట్లోనే ప్రకటించడం జరిగింది. ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి ఐదు నెలల కాలం గడిచినప్పటికీ వారిలో ఎలాంటి చలనం కలగలేదు. ఈ నేపథ్యంలో జిల్లా నీటి వనరుల శాఖ ఎస్ ఇ కొత్తచెరువును సందర్శించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూములపై సర్వహక్కులు రెవిన్యూ శాఖకే ఉంటాయని, మైనర్ ఇరిగేషన్ శాఖ ఆక్రమణదారులకు ఇచ్చిన నోటీసులు చెల్లవని అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారితో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ ఇ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి, మైనర్ ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అర్జున్ సింగ్ గ్రామ రెవిన్యూ అధికారి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో డి ఎల్ డి ఓ అన్వరా బేగం





**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 6 :** ప్రజా సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత అధికారులు స్పందించి వాటి పరిష్కార మార్గాలకు కృషి చేయాలని ఆత్మకూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారిణి అన్వరా బేగం సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం బండి ఆత్మకూరులో స్వచ్ఛ పదం కార్యక్రమం కింద జరుగుతున్న పారిశుద్ధ్య పనులను డిఎల్డిఓ అన్వరా బేగం పరిశీలించారు. సచివాలయం టు ను సందర్శించి, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ను, మినిట్స్ రిజిస్టర్ ను, తనిఖీ చేశారు. మూగజీవాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన నీటి తొట్టెను ఆమె పరిశీలించారు. డంపింగ్ యార్డ్ ను సందర్శించి ఎరువుల తయారీ విషయంపై పంచాయతీ కార్యదర్శి అక్బర్ తో అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయం వన్ ను కూడా డి ఎల్ డి ఓ ఆకస్మికంగా సందర్శించారు. పెండింగ్ కామెడీ సర్వే, ఓటర్ మ్యాపింగ్ పై సిబ్బందికి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో డీఎల్డీవో మాట్లాడారు. దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంలో సిబ్బంది చొరవ చూపాలని ఆదేశించారు. గ్రామాలలో వీధిలైట్ల నిర్వహణ విషయంలో జూనియర్ లైన్మెన్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే వారికి నోటీసులు ఇవ్వాలని డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తమును ఆమె ఆదేశించారు. ఒక డివిజన్ స్థాయి అధికారి బండి ఆత్మకూరులోని సచివాలయాలను సందర్శించినప్పటికీ, సంబంధిత ఎంపీడీవో ఈ ప్రాంతం వైపు రాకపోవడం చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో జి ఎస్ డబ్ల్యు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, సచివాలయ సిబ్బంది, శ్రీ దివ్య, జ్యోత్స్న, చైతన్య, సునీల్, ఏఎన్ఎం పుష్పావతమ్మ, టిడిపి గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, జాకిర్ ఖాన్ అంజాత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు..



# నంద్యాల మున్సిపాలిటీలో వాటర్ వర్క్ లో కొళాయి కనెక్షన్ ఆన్లైన్ పై భారీగా గోల్మాల్.



**3 కోట్ల గోల్మాల్ జరిగినట్టు సమాచారం.**

**వాటర్ వర్క్ లో ఓ ఉద్యోగి బదిలీ అవుతుండడంతో బయటకు వస్తున్న బాధితులు.**

**గతంలో బట్టబయలు చేయడంతో 228 కనెక్షన్లు తొలగించిన అధికారులు.**

**నేటికి కొళాయి కనెక్షన్లు ఆన్లైన్ లో లేకపోవడం గమనార్హం.**

**విజిలెన్స్,ఏసీబీ,సి. ఐ .డి అధికారులు లోతుగా విచారిస్తే గోల్మాల్ బయట పడుతుంది.**

**పిట్టర్లు నోరు తెరిస్తే గోల్మాల్ బయటపడనుందా.**

**20 ఏళ్లనుంచి కమర్షియల్ కనెక్షన్లు 303...నేడు 308 ఇంతేనా.**

**ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలంటున్న ప్రజలు.**

**నంద్యాల సిటీ బ్యూరో మే 6 ( నంది పత్రిక )** నంద్యాల మున్సిపాలిటీ గోల్మాల్ కు వేదికగా మారిందిఅధికారులు,క్రింది స్థాయి సిబ్బంది ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు నష్టం కలిగిస్తున్న ఉన్నతాధికారులు కనీసం విచారణ కూడా చేయకపోవడంతో అధికారులకు ఆడిందే ఆట,పాడిందే పాటగా మారింది.నంద్యాల మున్సిపాలిటీలో కమషియల్ కనెక్షన్లు నేటికి ఎన్ని ఉన్నాయో ఆన్లైన్ చేయకపోవడం విశేషం.ఈ గోల్మాల్ కు సూత్రధారిగా వ్యవహరిస్తున్న ఓ కింది స్తాయి ఉద్యోగి మరో ప్రాంతానికి బదిలీ అవుతుండడంతో బాధితులు బయటకు వస్తున్నారు. కొందరు అధికారులు,ఆ ఉద్యోగి దాదాపు 3 కోట్ల మేరా గోల్మాల్ చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విజిలెన్స్,ఏసీబీ అధికారులు లోతుగా విచారణ చేస్తే గోల్మాల్ విషయం బయటపడుతుంది.పిట్టర్లు ఏ కనెక్షన్ ఇస్తున్నారో వారికి పూర్తిగా తెలుసు,వారు నోరు విప్పితే అసలు గోల్మాల్ సూత్రధారులు బయటపడతారు.వివరాల్లోకి వెళితే నంద్యాల మున్సిపాలిటీలో కొళాయి కనెక్షన్లు రెండు విధానాలు ఉంటాయి.ఇళ్లకు డొమెస్టిక్,వ్యాపారాలకు కమర్షియల్ కనెక్షన్లు ఇస్తారు.ప్రభుత్వం ఇంటికి కనెక్షన్ ఇవ్వడానికి చలానా రూపంలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఉన్న డబ్బు కడితే యజమాని పేరు మీద కనెక్షన్ ఇస్తారు.గతంలో కంప్యూటర్లు లేకపోవడంతో అధికారులు పుస్తకాల్లో రాసిందే తెలుస్తోంది. మరో వైపు వ్యాపారస్తులకు హోటల్స్,లాడ్జి, అపార్ట్మెంట్ ,ఆసుపత్రి,కళాశాలలు,హాస్టల్స్,అపార్ట్మెంట్ ఇలా కమర్షియల్ క్రిందికి వస్తాయి.వీటికి కనెక్షన్ ఇవ్వాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం లక్షల్లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. వ్యాపారస్తులకు ఇచ్చే కనెక్షన్ కు తప్పకుండా వాటర్ కు సంబంధించిన మీటర్ బిగిస్తారు.వెయ్యి లీటర్ల నీళ్ళు వాడుకుంటే ప్రభుత్వానికి 20 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.అప్పట్లో అంటే దాదాపు 2000 నుంచి కనెక్షన్లు ఇస్తూ వస్తున్నారు.పుస్తకాల్లో నమోదు చేయడంతో లెక్కలు ఎవరికి తెలియకుండా గుట్టుగా కొన్ని కమేషియల్ కనెక్షన్లు ఇచ్చి భారీగా డిపాజిట్ వసూలు చేశారు కానీ ప్రభుత్వ ఖాతాలో జమ లేకపోవడం విశేషం.గతంలో లోతుగా దర్యాప్తులో ఆసక్తికర విషయాలు తెలుసుకొని ప్రజల ముందుకు తీసుకొచ్చింది.పరిస్థితులకు అనుగుణంగా పుస్తకాల నుంచి కంప్యూటర్ యుగం వచ్చింది.ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని చేసినా కంప్యూటర్లో నిక్షిప్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే వాటర్ వర్క్ లో కమర్షియల్ కనెక్షన్ లు డొమెస్టిక్ కనెక్షన్ గా నమోదు చేశారో లేదో తెలియదు కానీ భారీగా డిపాజిట్లు తీసుకున్నట్టు సమాచారం.వాటర్ వర్క్ లో కమర్షియల్ కనెక్షన్లు గోల్మాల్ బయటపడడంతో అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దాదాపు 228 కనెక్షన్లు తొలగించారు.ఇంతవరకు బాగుంది తొలగించిన కనెక్షన్ లు అసలు ఆన్లైన్ లో నమోదు అయ్యి ఉన్నాయా లేదా,డిపాజిట్ లు ప్రభుత్వ ఖాతాలో వేసారా,అధికారుల ఖాతాలో పడ్డాయా అనే విషయాన్ని గోప్యంగా పెట్టారు.ప్రభుత్వ లెక్కల్లో మాత్రం గత రెండేళ్ల క్రితం వరకు 303 కమర్షియల్ కనెక్షన్లు ఉన్నట్టు చెపుతున్నారు కానీ పూర్తి వివరాలు ఆన్లైన్లో ఉన్నాయో లేదో మిలియన్ డాలర్ల ప్రశ్న.మరో వైపు ఇటీవల విచారణ చేస్తే ప్రస్తుతం 308 కనెక్షన్లు ఉన్నట్టు చెపుతున్నారు.ప్రస్తుతం కట్ చేసినవే 228 ఉంటే ఇంకా ఎన్నో కనెక్షన్లు అనధికారికంగా ఉన్నట్టు సమాచారం.అధికారుల తనికిల్లో బయటపడి 228 కనెక్షన్లు కట్ చేసిన వివరాలు వాటర్ వర్క్ డి.ఈ వద్ద కనెక్షన్ దారుల పేర్లు,ఫోన్ నంబర్ల ఉన్నా నేటికి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం అంతుపట్టడం లేదు.మరో వైపు ఈ గోల్మాల్ కు సూత్రధారి అయిన ఓ చిరు ఉద్యోగి మరో ప్రాంతానికి బదిలీ అవుతుండడంతో కొందరు బాధితులకు కలవరం మొదలైంది.గతంలో కనెక్షన్లు పొందిన వారి వద్దకు అధికారులు వెళ్ళి లక్షల్లో డిపాజిట్ చేయాలని చేయకపోతే కనెక్షన్ తొలగిస్తామని చెప్పడంతో గతంలో చిల్లించామని ఇప్పుడు మళ్ళీ చెల్లించాలని వత్తిడి చేయడం తో తప్పు మీరు చేసి మళ్ళీ మాస్ వద్దకు వస్తె ఎలా అని నిలదీస్తున్నారు.సమాచారం అధికారుల వద్ద పూర్తీగా ఉన్నా విచారణ ఎందుకు చేయడంలేదో అర్థం కానీ పరిస్థితి.ఆ చిరు ఉద్యోగి ఇక్కడ నుంచి మరో చోటికి బదిలీ అయితే ఆయన స్థానంలో వచ్చే ఉద్యోగిపై ఈ గోల్మాల్ బాగోతం మెడకు చుట్టుకుంటుందని తెలుస్తోంది.రూపాయి, రెండు రూపాయలు కాదు విజిలెన్స్,ఏసీబీ,సి. ఐ .డి అధికారులు వాటర్ వర్క్ లో పుస్తకాల్లో వివరాలు,ఆన్లైన్ లో నమోదుపై పూర్తి విచారణ చేస్తే గోల్మాల్ బాగోతం బయటపడుతుంది.విచారణ చేసి గోల్మాల్ బయటపెడతారో, లైట్ గా తీసుకొని విచారణ చేయకుండా ఉంటారో వేచిచూద్దాం.



# నీటి కోసం గ్రామం కలిసికట్టుగా

## నంద్యాల జిల్లాలో ఆదర్శంగా నిలిచిన మల్యాల





**పూడికతీతతో పునర్జీవం పొందిన కృష్ణయ్య కుంట**

**జలధార - జలహారతితో మల్యాల గ్రామానికి నీటి భరోసా**

**గ్రామస్థుల ఐక్యతతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**ఉపాధి హామీ పథకం ద్వారా కుంటకు కొత్త జీవం**

**పశువుల దాహార్తి తీర్చే జీవనాధారం మళ్లీ నిండుతోంది**

**నంద్యాల ప్రతినిధి. మే 06 . (నంది పత్రిక ):** నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలం, మల్యాల గ్రామండ ఒక చిన్న గ్రామం. కానీ నీటి సంరక్షణలో పెద్ద సందేశాన్ని అందించినది. గ్రామంలోని కృష్ణయ్య కుంట – దాదాపు ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ నీటి వనరు, సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు, ముఖ్యంగా పశువులకు జీవనాధారంగా నిలిచింది. రోజూ 500 నుంచి 600 పశువులు ఈ కుంటలోని నీటితో దాహం తీర్చుకుంటూ వచ్చాయి. వేసవిలో నీటి కొరత ఎక్కువయ్యే సమయంలో కూడా ఈ కుంట గ్రామానికి ఆదారంగా నిలిచేది. అవసరమైనప్పుడు గ్రామస్తులు కూడా ఇక్కడి నుంచే నీటిని వినియోగించేవారు.అయితే, గత రెండు సంవత్సరాలుగా పూడిక తీయకపోవడంతో కుంటలో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయింది. పరిస్థితి మరింత దిగజారుతూ, కుంట పూర్తిగా ఎండిపోవడానికి చేరువైంది. గ్రామంలో నీటి సమస్య మళ్లీ తలెత్తే సూచనలు కనిపించాయి.ఈ విషయంపై సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.గ్రామ ప్రజలకు, పశువులకు ఉపయోగపడే ఈ కృష్ణయ్య కుంటను పునరుద్ధరించడం అత్యవసరమని గుర్తించిన ఆమె, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+ూ) కింద పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశాల మేరకు అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుని, కుంటలో పూడిక తీత పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు.గత రెండు వారాలుగా మట్టి బుట్టలతో మోస్తూ, చెమటోడ్చుతూ పనిచేస్తున్న గ్రామస్థుల ఉత్సాహం చూస్తే ఇది కేవలం పని కాదు – తమ భవిష్యత్తు కోసం చేస్తున్న యజ్ఞంలా అనిపిస్తుంది. ప్రతిరోజూ సుమారు 100 నుంచి 120 మంది వరకు శ్రామికులు పనులకు హాజరై, ఎంతో నిబద్ధతతో కృషి చేస్తున్నారు. గ్రామస్తులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పనుల్లో పాలుపంచుకుంటూ, తమ గ్రామానికి అవసరమైన నీటి వనరును కాపాడుకోవడంలో భాగస్వాములవుతున్నారు. జిల్లా కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో సాగుతున్న ఈ కార్యక్రమం, గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.ఈ పనులకు రు. 4,17,541/– అంచనా వ్యయం కేటాయించబడింది. అలాగే కేసి కెనాల్ నుండి సిమెంట్ కాల్వ ద్వారా నీటిని ఈ కుంటకు మళ్లించే ఏర్పాట్లు కూడా ఉన్నాయి, ఇది కుంటను మరింత స్థిరంగా నీటితో నింపే కీలక అంశంగా మారింది.జలధార – జలహారతి కార్యక్రమం కింద చేపట్టిన ఈ చర్యలు ఇప్పటికే ఫలితాలను చూపించడం ప్రారంభించాయి. పూడిక తొలగింపుతో కుంటలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. దీని వల్ల భూగర్భ జలాలు పునరుద్ధరించబడుతూ, చుట్టుపక్కల బోర్లు, బావుల్లో నీటి మట్టం కూడా పెరుగుతుంది. ఈ మార్పుతో రైతులకు సాగునీటి భరోసా లభించడమే కాకుండా, గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య కూడా గణనీయంగా తగ్గుతుంది. ముఖ్యంగా పశువులకు ఇకపై వేసవిలో నీటి ఇబ్బంది ఉండదనే నమ్మకం గ్రామస్థుల్లో పెరిగింది.మల్యాల గ్రామ ప్రజల ఐక్యత, కృషి, సంకల్పమే ఈ కుంటను మళ్లీ జీవంతో నింపుతోంది. “మన నీరు – మన భవిష్యత్తు” అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ, మల్యాల గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. చిన్న ప్రయత్నండ పెద్ద మార్పుడ ఇదే మల్యాల విజయగాథ!



# సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం.

### నంద్యాల ఎం బిపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నంద్యాల సిటీ బ్యూరో మే 6 ( నంది పత్రిక )** సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని, బేడ బుడగ జంగం కులానికి తెలుగుదేశం పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల వై ఎస్ ఆర్ నగర్ లోని బేడ బుడగ విద్యార్థుల వసతి గృహంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి కార్యక్రమంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ ను తాను చిన్నప్పటి నుంచి చూస్తున్న, తన కులం బాగుకోసం నిరంతరం పనిచేస్తున్నాడని అభినందించారు. పిల్లల భవిష్యత్ కోసం మనోహర్ లాంటి వారు అవసరం అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో రెండు సార్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపారని, తాను బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం రెండు సార్లు పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లానని, టీడీపీ మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు. బిక్షాటనతో సంచార జాతి బిడ్డల చదువుకు దూరంగా ఉంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రంలోనే మొట్ట మొదటగా ప్రత్యేకంగా బుడగ జంగాల అర్బన్ రెసిడెన్సీ వసతి నంద్యాలలో ప్రభుత్వ ఏర్పాటు మంచి పరిణామం అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో బేడ బుడగ జంగం కులానికి ఎస్ సి రిజర్వేషన్ కోసం కృషి చేయాలని, నంద్యాల వసతి గృహంకు ప్రభుత్వం స్థలం కేటాయించి శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని, అర్బన్ రెసిడెన్సీయల్ వసతిని అర్బన్ పదం కాకుండా రెసిడెన్సీయల్ గా మార్పుకు చర్యలు తీసుకువాలని, విద్యార్థులకు మినరల్ వాటర్ ఫ్లాంట్ మంజూరు చేయాలని కోరగా వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబ్దరి స్పందించి జిల్లా కలెక్టర్ ద్వారా 40 సెంట్ల ప్రభుత్వ స్థలం వసతి గృహంకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ఫ్లాంట్ మంజూరు చేస్తున్నామని, బిక్షాటన మాని ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అవరోధించాలని, ఇక్కడ చదివి ఇటీవల 10 వ తరగతి పరీక్షల్లో 450 మార్కులు సాధించిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని, మీకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని టీచర్స్, విద్యార్థులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఎంపీ, డి ఈ ఓ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష ప్రాజెక్టు కో - ఆర్డినేటర్ నిత్యానందరాజులు, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, ఆప్కాబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ బి ఎస్ నవీన్ కుమార్, బేడ బుడగ జంగం రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు, ఎస్ సి, ఎస్ టి మానిటరింగ్ కమిటీ సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ, హాస్టల్ నిర్వాహకులు గడ్డం సుబ్బారాయుడు. జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.




# పుట్టుపల్లి దళితుల సాగు భూములకు అటవీ శాఖ ఆటంకాలు తొలగించాలి







### 32 ఏళ్లుగా సాగులో ఉన్నా పట్టాలు ఇవ్వకుండా వేధింపులు అన్యాయం డిఆర్ఓ రాము నాయక్ కు సిపిఐ ఆధ్వర్యంలో బాధితుల విన్నపం

**నంద్యాల ప్రతినిధి. మే 06 . (నంది పత్రిక ):**మహానంది మండలం బుక్కాపురం పంచాయతీ పరిధిలోని పుట్టుపల్లి మజరా గ్రామానికి చెందిన 32 దళిత కుటుంబాలు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములపై అటవీ శాఖ అధికారులు సాగిస్తున్న వేధింపులను వెంటనే నిలువరించాలని, వారికి తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు. బుధవారం నాడు జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ ను కలిసి పుట్టుపల్లి గ్రామ బాధితులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రంగా నాయుడు మాట్లాడుతూ పుట్టుపల్లికి చెందిన 32 పేద దళిత కుటుంబాలు గత 32 సంవత్సరాలుగా కృష్ణనంది దేవస్థానం సమీపంలోని తెలుగు గంగ ప్రధాన కాలువ వద్ద గల సర్వే నెంబర్లు 681, 797, 798, 799, 800, 809, 810 లలో ఉన్న సుమారు 87.31 ఎకరాల బంజరు భూమిని సాగు చేసుకుంటున్నారన్నారు. 1992 నుండి ఆ భూమిలో అరటి పంట పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆ భూమి తప్ప వారికి మరో జీవనాధారం లేదని వివరించారు. ఈ భూమిపై గతంలోనే అనేక అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయని, 24.10.1995న అప్పటి మహానంది తహశీల్దారు (ఆర్.సి.బి/826/95) ఈ భూమిని పేద దళితులకు రైతువారీ పట్టాలుగా ఇవ్వవచ్చని జిల్లా కలెక్టరుకు నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే 22.02.1996న నంద్యాల సబ్ కలెక్టరు (ఆర్.సి.బి./2760/95) ఈ భూమిని జె.ఎఫ్.యం. పథకం కింద దళితులకు కేటాయించాలని డివిజనల్ ఫారెస్ట్ అధికారిని ఆదేశించారని తెలిపారు. అనంతరం 25.11.1997న వి.ఎ.ఓ, పోలీసులు, ఫారెస్టు అధికారులు సంయుక్తంగా నిర్వహించిన పంచనామాలో.. ఈ భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం 'రెవెన్యూ భూమి' గానే ఉన్నట్లు, జి.ఓ.యం.యస్. నెం. 278 ప్రకారం ఫారెస్టు శాఖకు బదిలీ అయినట్లు ఎటువంటి రికార్డులు లేవని స్పష్టంగా పేర్కొన్నారని నాయకులు వివరించారు. అప్పట్లో అనంతపురం శాసనసభ్యులు కె. రామకృష్ణ సైతం 18.09.1997న అప్పటి రెవెన్యూ శాఖా మంత్రి దేవేందర్ గౌడ్ కు ఈ సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారన్నారు. దళితులపై అటవీ శాఖ బనాయించిన అక్రమ కేసులను (సి.సి.నెం. 253/98) నంద్యాల జె.యం.ఎఫ్.సి. కోర్టు 23.01.2002న కొట్టివేస్తూ తీర్పునిచ్చిందని, అలాగే 16.10.2008న మరో కేసులో (సి.సి.నెం. 537) కూడా దళితులకు అనుకూలంగా తీర్పు వచ్చిందని పేర్కొన్నారు. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ, గత మే 4వ తేదీన ఫారెస్టు అధికారులు గ్రామంలో దండోరా వేయించి, అరటి పంటను ధ్వంసం చేస్తామని, పొలాలను ఖాళీ చేయాలని బెదిరించడం దారుణమన్నారు. అధికారుల దుందుడుకు చర్యలతో పేదలు భయాందోళనలకు గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి 87.31 ఎకరాల భూమిని సర్వే చేయించి శాశ్వత పట్టాలు ఇవ్వాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి ఆర్. సామేలు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న, సిపిఐ సీనియర్ నాయకులు బి. సంజీవులు, పుట్టుపల్లి గ్రామ దళిత బాధితులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇసుక సరఫరా సక్రమ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు..!

### డిఎల్ఎస్సి(జిల్లా స్థాయి ఇసుక కమిటీ) సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, బ్యూరో చీఫ్ మే 6 :నంది పత్రిక** జిల్లాలో ఇసుక తవ్వకాలు, రవాణా మరియు సరఫరా వ్యవస్థను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిఎల్ఎస్ సి) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి.. మాట్లాడుతూ... ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పట్టా భూముల్లో ఇసుక డీ-కాస్టింగ్‌కు అనుమతుల విషయాన్ని సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. రాజంపేట మండల పరిధిలోని కొన్ని భూముల్లో ఇసుక తవ్వకాల అనుమతిపై చర్చించి, నిర్ణయాన్ని కమిటీ తీసుకోనుందని పేర్కొన్నారు. అలాగే పక్క జిల్లా అయిన అన్నమయ్య జిల్లాలో బాహుదా నదిలో నిర్వహిస్తున్న ఇసుక రీచ్‌కు సంబంధించిన ఏజెన్సీ అధిక ఖర్చులు, తక్కువ ఇసుక లభ్యత కారణంగా పనులు నిలిపివేయాలన్న అభ్యర్థనపై కూడా సమావేశంలో చర్చించారు. దీనిపై తుది నిర్ణయాన్ని కమిటీ తీసుకుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షా కాలంలో ఇసుక తవ్వకాలు నిలిచిపోయే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు నిరంతర ఇసుక సరఫరా కల్పించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు 4 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక లక్ష్యాన్ని నిర్ణయించిన నేపథ్యంలో, 6 సెమీ-మెకనైజ్డ్ రీచ్‌లు, 2 మాన్యువల్ రీచ్‌లను ప్రారంభించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు జిల్లా, డివిజనల్ స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రెగ్యులర్ తనిఖీలు నిర్వహిస్తూ స్టాక్ యార్డులు, ఇసుక రీచ్‌లపై నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇటీవల ఇసుక అక్రమ రవాణాపై వచ్చిన ఫిర్యాదులు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ ) కేసులను దృష్టిలో ఉంచుకుని కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కచ్చితంగా అమలు చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ఇసుక సరఫరా వ్యవస్థ సక్రమంగా నడుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గనులు భూగర్భ శాఖ డిడి సుబ్రమణ్యం, రీజినల్ ట్రాన్స్పోర్ట్, పోలీస్ అధికారులు, భూగర్భ గనుల శాఖ, పిసీబీ శాఖ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# అందరికీ నోటీసులు ఇవ్వండి

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 6:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జుటూరు గ్రామంలో ని రక్షిత మంచినీటి సరఫరా పథకం ద్వారా విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసుకొని నీరు పొందుతున్న వారందరికీ నోటీసులు ఇవ్వాలని దళిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. సంత జుటూరు గ్రామంలో ని ఎస్సీ కాలనీలో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ సిబ్బంది ఎస్ఐ జగన్మోహన్ పోలీసులు, మంగళవారం ఎస్సీ కాలనీలో పర్యటించారు. కాలనీలో అక్రమంగా మోటర్లు వేసుకొని నీళ్లు పారించుకుంటున్నారని పంచాయతీ కార్యదర్శి నోటీసులను ఇవ్వడం జరిగింది. ఈ మేరకు అధికారులు అందరూ కాలనీని సందర్శించి మోటార్లను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై అక్కడ ఉన్న 20 కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులు అడ్డు చెప్పారు. గ్రామంలో తమ కుటుంబాలే మోటార్లు వేసుకొని నీటిని వినియోగించుకోవడంలేదని, అందరూ మోటార్లు వేసుకొని నీటిని వినియోగించుకుంటున్నారని, వారందరి మోటార్లను కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై బుధవారం సంబంధిత ఎంపీడీవో గాయత్రీ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మోటార్లను ఎటువంటి పరిస్థితులలోనూ తొలగించమని, జిల్లా కలెక్టర్ ను కలిసి ఈ విషయాన్ని వివరిస్తామని దళిత కుటుంబాలు ఎంపీడీవో తో చెప్పుకున్నారు. అయితే గ్రామంలో మోటార్లు వేసుకొని నీటిని వినియోగించుకుంటున్న వ్యక్తులందరికీ నోటీసులు ఇవ్వమని ఎంపీడీవో గాయత్రి సంబంధిత కార్యదర్శిని ఆదేశించినట్లుగా సమాచారం.



### జిల్లా డిప్యూటీ గణాంకాధికారిగా అరుణాదేవి

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 6** : నంద్యాల జిల్లా డిప్యూటీ ఘనంగా అధికారిగా అరుణాదేవి నియమితులయ్యారు. బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో సహాయ గణంకా అధికారిగా పనిచేస్తున్న అరుణాదేవికి జిల్లా డిప్యూటీ గణాంకాధికారిగా పదోన్నతిని ఇస్తూ డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు గణాంకాధికారి గోపాల్ ఉత్తర్వులను జారీ చేశారు. పదోన్నతి పొందిన అరుణాదేవిని మండల తాసిల్దార్ పద్మావతి తోపాటు రెవిన్యూ సిబ్బంది అభినందించారు.



# ఏళ్ళ తరబడి దుర్వాసన, పొగ తో ఇబ్బంది పడుతుతున్న కాలనీవాసులు

### నూతన డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలని డిమాండ్.

### సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల విజ్ఞప్తి

**బేతంచెర్ల మే 6 ( నంది పత్రిక )** బేతంచర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామంలోని జగనన్న కాలనీ వాసులకు, ప్రజలకు నూతన గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని జగనన్న కాలనీవాసులు సూర్య నారాయణ, బాలన్న, బండల బాషా బుధవారం విలేఖరి లకు తెలిపారు. వారు మాట్లాడుతూ జగనన్న కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని, ఆ కాలనీ లో దాదాపు 25 కుటుంబాలు జీవనం సాగిస్తున్నామనితెలిపారు. డంపింగ్ యార్డ్ నుండి నిత్యం దుర్వాసన, పొగతో బాధపడుతున్నామన్నారు . చెత్త కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరిగి, ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు వాపోతున్నారు. దాని ద్వారా శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయని వారు వాపోయారు. సంబంధిత అధికారులు ఈ డంపింగ్ యార్డ్‌ను వేరే ప్రాంతానికి తరలించి, మా ఆరోగ్యం కాపడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని జగనన్న కాలనీవాసులు అంటున్నారు. ఈ విషయం పై డిప్యూటీ ఎంపీడీఓ పరమేశ్వర రెడ్డి మరియు పంచాయతీ సెక్రటరిని ని వివరణ కోరగాఅందుకు వారు స్పందిస్తూ,మేము రంగాపురం గ్రామ పంచాయతీ నూతన డంపింగ్ యార్డ్ స్థలం కొరకుబేతంచెర్ల మండల తహసీల్దార్ ద్రుష్టి కి తీసుకొని వెళ్లామని, వారు వేరే స్థలం చూపిస్తే నూతన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామన్నారు.



# బండి ఆత్మకూరులో దేవాలయ భూములు వేలం

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 6** : బండి ఆత్మకూరు లో బుధవారం ఒక సంవత్సరం కౌలు నిమిత్తమై దేవాలయ భూములకు దేవాలయ శాఖ వేలం పాటలను నిర్వహించింది. గ్రామంలోని శ్రీ లక్ష్మీ జనార్ధన, ఆంజనేయ స్వామి దేవస్థానములకు సంబంధించిన 37.14 ఎకరాల భూములకు వేలంపాటలను నిర్వహించారు. గత సంవత్సరం నిర్వహించిన వేలం పాటలలో 8 లక్షల 4 వేల రూపాయల ఆదాయం వచ్చింది. బుధవారం నిర్వహించిన వేలం పాటలలో తొమ్మిది లక్షల 19వేల రూపాయలు రావడం జరిగింది. మొత్తం మీద గత ఏడాది కంటే ఈ సంవత్సరం లక్ష 15 వేల రూపాయల ఆదాయం లభించింది. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నాగప్రసాద్, చైర్మన్ ఇటుకల వెంకటరామిరెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, బైరెడ్డి లక్ష్మిరెడ్డి, ఆలయ అర్చకులు వడ్ల రాఘవాచారి గ్రామ పెద్దలు రైతులు ఈ వేలం పాటల్లో పాల్గొన్నారు.



# గుంటకల్ మార్కాపురం రోడ్ మధ్య నూతన రైలు సేవ ప్రారంభం

**నంద్యాల ప్రతినిధి. మే 06 . (నంది పత్రిక ):**పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ శబరి సూచనల మేరకు ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో గుంటకల్ నంద్యాల మార్కాపురం రోడ్ మధ్య నూతన రైలు సేవను ప్రారంభిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ట్రైన్ నెం. 57407/57408 గుంటకల్ మార్కాపురం రోడ్ గుంటకల్ నూతన రైలు సేవ ప్రారంభోత్సవ కార్యక్రమం 12 మే 2026న మధ్యాహ్నం 3:30 గంటలకు నంద్యాల రైల్వే స్టేషన్‌లో ఘనంగా నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ మంత్రి ఎన్. మహమ్మద్ ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై రైలును ప్రారంభించనున్నారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు డా. బైరెడ్డి శబరి ప్రత్యేక అతిథిగా పాల్గొననున్నారు. ఇతర ప్రజాప్రతినిధులు, రైల్వే అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఈ నూతన రైలు సేవ ప్రారంభంతో గుంటకల్,నంద్యాల,మార్కాపురం ప్రాంతాల మధ్య ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు,వ్యాపార వర్గాలకు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలగనుంది.



## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి




**మంత్రాలయం న్యూస్ :** మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి వారి దర్శనం కోసం మంగళూరు, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు /వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు /పత్తికొండ అసెంబ్లీ పరిశీలకులు / పెద్దాయన వై. సీతారామిరెడ్డి , వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి అన్నారు... బుధవారం మండల కేంద్రంలో వైకే ట్రావెల్స్ యాజమాన్యం వారు నూతనంగా తీసుకుని వచ్చిన స్లీపర్ కోచ్ బస్సు కు ప్రత్యేక పూజలు చేసి జెండా ఊపి బస్సు ను ప్రారంభించారు. వీరితో పాటు వైస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు /ఆదోని అసెంబ్లీ పరిశీలకులు ఆర్. పురుషోత్తం , అడ్వకేట్ బూదూరు లక్ష్మి నారాయణ రెడ్డి , గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. వీరికి శాలువ కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి స్వీట్ బాక్స్ లు అందజేశారు...



## రాయితీపై వ్యవసాయ పనిముట్లు: దరఖాస్తుల ఆహ్వానం

**నంది పత్రిక –ప్యాపిలి** వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆధునిక వ్యవసాయ పరికరాలను రాయితీపై పొందేందుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్యాపిలి మండల వ్యవసాయ అధికారి ఎ.ఓరాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డోన్ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మే 5వ తేదీ నుండి మే 19వ తేదీ వరకు.వెబ్సైట్: ంవవస.ఖజూ.స్త్రశీజ.ఱఅ/ఖీవీ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్

**అందుబాటులో ఉన్న పరికరాలు:**ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, బేలర్లు, తైవాన్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లు, ట్రాక్టర్ దుక్క దమ్ము సెట్లు వంటి వివిధ రకాల పనిముట్లు రాయితీపై లభించనున్నాయి. రైతుల వర్గీకరణను బట్టి సబ్సిడీ ఈ విధంగా ఉంటుందని 50% సబ్సిడీ చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులు ఎస్సీ, ఎస్టీ రైతులకు40% సబ్సిడీ: ఇతర రైతులకు.వ్యవసాయ భూమి ఆర్వోఆర్ కలిగి ఉన్న రైతులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.గత ఏడాది (2024–25) రాయితీపై పరికరాలు పొందిన కుటుంబ సభ్యులు దరఖాస్తుకు అనర్హులు. దరఖాస్తు చేసుకున్న వారి నుండి లాటరీ పద్ధతి ద్వారా జాయింట్ కలెక్టర్ సమక్షంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఆసక్తి గల రైతులు మరిన్ని వివరాల కోసం తమ పరిధిలోని స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని ఏఓ రాజేష్ సూచించారు.

## నంద్యాల జిల్లా 'ఆవాజ్' ఉపాధ్యక్షుడిగా రసూల్ ఎన్నిక: డోన్ ముస్లిం మైనార్టీల హర్షం




**నంది పత్రిక –ప్యాపీలి** ముస్లిం మైనార్టీల సమస్యలపై నిరంతరం గళమెత్తే ఉద్యమనేత,ప్యాపీలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన రసూల్ నంద్యాల జిల్లా ఆవాజ్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ముస్లింల సంక్షేమం కోసం ఆయన సాగిస్తున్న పోరాటాలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఆవాజ్ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

**ముస్లిం రిజర్వేషన్ల సాధనలో కీలక పాత్ర**ముస్లిం మైనార్టీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రసూల్ గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అనేక పోరాటాలు చేశారు. డోన్ నియోజకవర్గంలో ముస్లింల హక్కుల కోసం నిరాహార దీక్షలు చేపట్టి, రాష్ట్రంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు దక్కేలా చేయడంలో కీలక పాత్ర పోషించిన తొలి వ్యక్తిగా రసూల్ గుర్తింపు పొందారు.

**అన్యాయాలపై రాజీలేని పోరాటం** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సి ఏ ఏ,ఎన్ ఆర్ సి వంటి ముస్లిం వ్యతిరేక బిల్లులకు వ్యతిరేకంగా రసూల్ నిరంతరం నిరసనలు వ్యక్తం చేస్తూ వచ్చారు. వీటితో పాటు పలు సామాజిక అంశాలపై ఆయన గళం విప్పారు. మౌజన్, ఇమామ్లకు గౌరవ వేతనాలు అందించాలని, మైనార్టీ రుణాలు తక్షణమే మంజూరు చేయాలని దుల్హన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేస్తూ వచ్చారు.హిజాబ్ వివాదం, లౌడ్ స్పీకర్ల అంశం, ఆహారపు అలవాట్లపై ఆంక్షలు, లవ్ జిహాద్, ఘర్ వాపసి, గోరక్షకుల పేరిట మైనార్టీలపై జరుగుతున్న దాడులను రసూల్ ఎప్పటికప్పుడు తీవ్రంగా ఖండిస్తూ, బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీశారు.నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ మైనార్టీల హక్కుల కోసం పోరాడుతున్న రసూల్, ఇప్పుడు జిల్లా స్థాయిలో ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల డోన్ నియోజకవర్గ ముస్లిం సోదరులు ఆవాజ్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రసూల్ నాయకత్వంలో మైనార్టీల సమస్యలకు మరింత పరిష్కారం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన... ఎంపీడీవో



**జూపాడుబంగ్లా మే 6( నంది పత్రిక)** మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో గోపికృష్ణ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. తంగడంచ చెరువులో జరుగుతున్న పనుల తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కొలతలు ప్రకారమే పని చేస్తే పనికి తగ్గ వేతనం అందజేయడం జరుగుతుంది అన్నారు. ఉపాధి పనులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ కూలీలు పనుల ఎండ వేడిమికి గురికాకుండా ఉదయం పూట పనులకు వచ్చి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. పనులేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టి ఏ, అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో ఆర్యవైశ్య సంఘం బహిష్కరణపై నిరాహార దీక్ష

### కమిటీ చర్యలపై వివాదం కోర్టుకు వెళ్లనున్న హ్యూమన్ రైట్స్

**పోరుమామిళ్ల, మే 6 (నంది పత్రిక):**వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో ఆర్యవైశ్య సంఘం తీసుకున్న బహిష్కరణ నిర్ణయంపై వివాదం రగులుతోంది. సంఘం నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా గొర్ల మందుల సత్యనారాయణ నిరాహార దీక్షకు దిగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, హ్యూమన్ రైట్స్ సభ్యుల సమక్షంలో ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు.సత్యనారాయణ ఆరోపణల ప్రకారం, గతంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో జరిగిన చిన్నపాటి వివాదాన్ని కారణంగా చూపుతూ సంఘం శాశ్వత గౌరవాధ్యక్షుడు గుబ్బ చంద్రశేఖర్ మరియు కమిటీ సభ్యులు తనపై కక్ష సాధింపుకు దిగారని తెలిపారు. అసలు వివాదానికి సంబంధం లేని తనను మధ్యలో జోక్యం చేసుకున్నాడనే కారణంతో బహిష్కరించడం అన్యాయమని అన్నారు. తరువాత సంఘం నిర్ణయాలపై స్పష్టత కోసం 259 మంది సభ్యులతో సంతకాలు సేకరించి జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరినా కమిటీ పట్టించుకోలేదని తెలిపారు. దీంతో తనపై అన్యాయం జరుగుతోందన్న మనస్థాపంతో ఆత్మహత్యాయత్నం చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.




దసరా సందర్భంగా జరిగిన సమావేశంలో తన తప్పు వివరణ ఇచ్చి క్షమాపణ చెప్పినప్పటికీ, కమిటీ మినిట్స్‌లో వాస్తవాలను వక్రీకరించి తనపై మళ్లీ చర్యలు తీసుకుని బహిష్కరించారని ఆయన విమర్శించారు. తనను నమ్మించి సంతకాలు తీసుకుని కోర్టులో ఉపయోగించడం కూడా తప్పని అన్నారు.ఈ ఘటనపై స్పందించిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక బహిష్కరణ, ఆలయ పూజల నిలిపివేత వంటి చర్యలు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. సంఘం పెద్దలకు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు హ్యూమన్ రైట్స్ అండగా ఉంటుందని, బాధ్యులను కోర్టులో నిలబెడతామని హెచ్చరించారు.ఈ వివాదంలో రాజకీయ ప్రభావం కూడా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాను టిడిపి కార్యకర్తనని, వైసీపీకి చెందిన నాయకుడిని వ్యతిరేకించినందుకే తనను లక్ష్యంగా చేసుకున్నారని సత్యనారాయణ ఆరోపించారు. స్థానిక నాయకులు కూడా న్యాయం చేయకపోవడం బాధాకరమన్నారు. ఘటనపై ప్రభుత్వం దృష్టిసారించి బాధితునికి న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జిల్లా చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణిరావు, ఆఫీస్ సెక్రటరీ కే. ప్రవీణ్, ఆర్గనైజర్ సెక్రెటరీ శ్రీనివాసులు, ఆఫీస్ సెక్రటరీ సుహాసిని, రామకోటి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్రీకరణకు ప్రాధాన్యం..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### సామ్ పథకం ద్వారా రైతులకు విస్తృత రాయితీలు

**కడప, బ్యూరో చీఫ్ మే 6 :నంది పత్రిక** జిల్లాలో వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా "హాహీావీ (ాబఎ వీఱంంఱశీఅ శీఅ ాాస్త్రతీఱఎబశ్రీబతీబ్రీ వీవఎష్టుఅఱఓఖఱశీఅ)" పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా.. జిల్లాలో రైతులకు వ్యవసాయ యంత్రాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పనితీరును మెరుగుపరచడం, కార్మిక వ్యయాన్ని తగ్గించడం, దిగుబడులను పెంచడం ప్రధాన లక్ష్యంగా ఈ పథకం అమలవుతోందని తెలిపారు. పథకం కింద రైతులకు వివిధ రకాల వ్యవసాయ యంత్రాల కొనుగోలుపై సబ్సిడీలు అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, రోటావేటర్లు, సీడ్ డ్రిల్లులు, హార్వెస్టర్లు, స్ప్రేయర్లు వంటి పరికరాలకు సబ్సిడీ అందుతుందన్నారు. చిన్న, సన్నకారు రైతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి, వారికి 40% నుండి 50% వరకు సబ్సిడీ కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ పథకం కింద 40 న్గూ లోపు ట్రాక్టర్లు, చిన్న యంత్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని, రైతులు తమ అవసరాలకు అనుగుణంగా యంత్రాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. వ్యవసాయ పనులు వేగంగా, సమయానికి పూర్తవ్వడం ద్వారా దిగుబడులు మెరుగుపడతాయన్నారు. ఈ పథకానికి అర్హులైన రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని



సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన "వ–ావవస" పోర్టల్ (ష్ట్రజూం://వంవవస.ఖజూ.స్త్రశీజ.ఱఅ–) ద్వారా నమోదు చేసుకుని అవసరమైన పత్రాలు అప్ లోడ్ చేసి అప్లికేషన్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆధార్, భూమి పత్రాలు, బ్యాంక్ ఖాతా వివరాలు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. ముందుగా రైతులు తమ వివరాలతో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, తర్వాత కావలసిన యంత్రాన్ని ఎంపిక చేసుకుని దరఖాస్తు చేయాలని తెలిపారు. ఈ పథకం కింద ఆన్ లైన్ దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసిన 15 రోజుల్లో సమర్పించాల్సి ఉంటుందన్నారు.పథకం కింద రైతులు క్రింది యంత్రాలకు దరఖాస్తు చేసుకోవచ్చు...

- ట్రాక్టర్లు (40 న్గూ లోపు)
- పవర్ టిల్లర్లు
- రోటావేటర్లు
- కల్టివేటర్లు
- సీడ్ డ్రిల్లులు / సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్లులు
- ప్లాంటర్లు
- స్ప్రేయర్లు (పవర్ / ట్రాక్టర్ మౌంటెడ్)
- రీపర్లు
- హార్వెస్టర్లు (మినీ / కంబైన్)
- థ్రెషర్లు
- మల్చింగ్ యంత్రాలు
- వీడర్‌లు (పవర్ వీడర్‌లు)
- డ్రిప్ / స్ప్రింక్లర్ అనుబంధ పరికరాలు

అంతేకాకుండా గ్రామ స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తున్నామన్నారు. యంత్రాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ, రైతులను యంత్రీకరణ వైపు ప్రోత్సహిస్తున్నామన్నారు.

వ్యవసాయ రంగంలో కార్మికుల కొరతను అధిగమించడానికి యంత్రీకరణ ఎంతో అవసరమని, ఈ పథకం ద్వారా రైతులు తక్కువ సమయంలో ఎక్కువ పనులు పూర్తి చేసుకునే అవకాశం పొందుతారన్నారు.

దీని ద్వారా వ్యవసాయం లాభదాయకంగా మారుతుందన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు జిల్లా, సంబంధిత మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రవేట్ కార్పొరేట విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలి..

### -ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ షాబీర్ భాష డిమాండ్

**మంత్రాలయం, మే 6,** : ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి జీవో నెంబర్ ఒకటి 1కి వ్యతిరేకంగా పట్టణంలో ఫ్లెక్సీలు, ఓర్డింగ్ బోర్డులు పెట్టి తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తున్న ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ దోపిడిని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా సమితి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద సమావేశం నిర్వహించారు. జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి యస్.షాబీర్ భాష, జిల్లా సహాయ కార్యదర్శి థామస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఈరేష్‌లు మాట్లాడుతూ, మంత్రాలయం లో ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమంగా ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ప్రచారాలు నిర్వహించకూడదని నిబంధన ఉన్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి తమ విద్యా సంస్థల యొక్క ర్యాంకుల ప్రచారాలు నిర్వహిస్తూ పెద్దపెద్ద ఫ్లెక్సీలు, బోర్డింగ్ బోర్డులు పెట్టి ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారని అన్నారు. అడ్మిషన్ల పేరుతో భారీగా ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని, కొన్ని విద్యా సంస్థలు అయితే ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేకున్నా ముందస్తు అడ్మిషన్లు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పెద్ద పెద్ద ప్రచార బోర్డులు పెట్టి, ప్రధాన కూడలిలలో పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో ప్రచారాలు నిర్వహిస్తూ పిఆర్వోలను విద్యార్థుల ఇండ్లకు పంపించి అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వా నియమ నిబంధనలు ఉల్లంఘించి ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లు చేస్తున్నప్పటికీ మంత్రాలయంలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు నిదర్శనం అన్నారు. విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు వాళ్లకిష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ నియామ నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ గుర్తింపు లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కోశాధికారి వీరేష్,నాయకులు, శివ , ఆకాష్, నర్సప్ప, రాజు, నవీన్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు పారదర్శక సేవలు అందించడమే లక్ష్యం.

### రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....** రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ హక్కులను మరింత భద్రపరచడం, భూములకు సంబంధించి పారదర్శక రికార్డులను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు.బుధవారం సి. బెలగల్ మండలం, కొత్తకోట గ్రామం, స్వర్ణ గ్రామ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూడ రైతులకు భూమిపై పూర్తి హక్కు, భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తోందన్నారు. రాజముద్రతో జారీ చేస్తున్న కొత్త పాసుపుస్తకాలు ప్రభుత్వ ధృవీకరణకు ప్రతీకగా నిలుస్తాయని, భూ రికార్డుల విషయంలో రైతులకు మరింత నమ్మకం కలిగిస్తాయని పేర్కొన్నారు. భూముల వివరాలు స్పష్టంగా, పారదర్శకంగా నమోదు కావడం ద్వారా భవిష్యత్తులో వివాదాలు తగ్గే అవకాశముందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో చైతన్య జ్యోతి పథకం రెండవ విడత ఎలక్ట్రానిక్, ప్రింటింగ్ మీడియా మిత్రులకులకు 1,84000 వేల రూపాయల పంపిణీ..

## గోళ్ళ రాజేష్ పాత్రికేయులను ఆర్థికంగా ఆదుకోవడం చాలా అభినందనీయం.. ఎంతోమందికి స్ఫూర్తిదాయకం

**నంద్యాల సిటీ బ్యూరో మే 6 ( నంది పత్రిక )** దేశ చరిత్రలో రాజకీయ,వ్యాపార,విద్య లో నంద్యాలకు ఒక పేరుంది.నంద్యాలనుంచి రాష్ట్రపతి,ప్రధాన మంత్రి,మంత్రులు, ఎమ్మెల్యే లుగా ఎదరో గెలుపొందడానికి ప్రధాన పాత్ర మీడియా పోషించింది.గత 30 ఏళ్లుగా నాయకులు పెద్ద,పెద్ద పదవులు పొందుతూ ,కోట్లు గడిస్తున్నారు.30 ఏళ్లుగా పాత్రికేయ వృత్తికి న్యాయం చేస్తున్నాం కానీ కుటుంబసభ్యులకు అన్యాయం చేశామని,భవిష్యత్తులో ఎవరు పాత్రికేయ రంగాన్ని ఎంచుకొని మీ భవిషత్తు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.నాటి నుంచి నేటి వరకు మీడియా ప్రతినిధుల సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యారు.వయసులో చిన్న వాడు అయినా మీడియా బాధలు తెలుసుకొని అస్పద్భందవుడిలా ఆడుకుంటున్న గోళ్ళ రాజేష్ కు సెల్యూట్ కొట్టాల్సిందే. గోళ్ళ రాజేష్ మీడియా ను ఆడుకుంటుంటే,రాజకీయ నాయకులు వాడుకుంటున్నారు అనేది నగ్న సత్యం.ఈ నేపథ్యంలోనే చైతన్య జ్యోతి పథకం ఏర్పాటుచేసి మీడియా మిత్రులకు దాదాపు లక్షా 84 వేల రూపాయలు పంపిణీ చేసి ఆర్థిక సహాయం చేశారు.ప్రతినెల పాత్రికేయులకు 1500 రూపాయల ప్రకారం రెండు నెలలకు ఒకసారి 3 వేలు ఇస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ మీడియా మిత్రులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వారికి ఆర్థిక సాయం కల్పిస్తున్నందు సంతోషం వ్యక్తం చేశారు. మీడియా మిత్రులను అందరూ కూడా కేవలం వాడుకుంటున్నారు తప్ప వారి బాగోగులను ఎవరు పట్టించుకోవడంలేదని విలేకరులు యాడ్స్ చేసుకుంటూ కేవలం కంపెనీలు ఇచ్చే ఆర్థిక సహకారంతోనే జీవిస్తున్నారని గోళ్ళ రాజేష్ మీడియా మిత్రులకు భవిష్యత్తులో ఇంకా ఎన్నో మంచి సేవ కార్యక్రమాలు అందించాలని ఇప్పటికైనా ప్రభుత్వాలు విలేకరులను గుర్తించి తగు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ కు అభినందనలు తెలియజేశారు. గోళ్ళ రాజేష్ విలేకరులను ఆదుకోవడం చాలా సంతోషకరమని విలేకరుల కష్టాలు అందరికీ తెలుసు కాని ఆదుకునేందుకు ఎవరు ముందుకు రారని ఈ సందర్భంగా విలేకరులను ఉద్దేశిస్తూ విలేకరులు కూడా తమ వృత్తిలో కొనసాగుతూ ఏదైనా వ్యాపారం చేసుకుంటూ ఆర్థికంగా బలపడి ముందుకు వెళ్లాలని ప్రతి ఒక్క పాత్రికేయుడు తెలివైన వారే అని ప్రభుత్వం కూడా విలేకరులకు ప్రోత్సాహకాలను అందించే విధంగా భవిష్యత్తులో ముందుకు వెళ్తామని మరొకసారి పాత్రికేయులకు ఆర్థిక సహాయం అందించిన గోళ్ళ రాజేష్కు కృతజ్ఞతలు తెలిపారు. విలేకరులకు చేస్తున్న ఆర్థిక సహాయం అభినందించదగ్గ విషయమని ఇంకొకరికి స్ఫూర్తిదాయకమని గోళ్ళ రాజేష్ కేవలం పాత్రికేయులకే కాకుండా అన్ని రకాల వర్గాల వారికి ఎన్నో రకాల ఆర్థిక సేవా సాయక సహకారాలు అందిస్తున్నారని ప్రభుత్వాలు చేయని కార్యక్రమాలు గోళ్ళ రాజేష్ చేస్తున్నారని గోళ్ళ రాజేష్ ని కొనియాడారు. గడిచిన 20 ఏండ్ల క్రితం ఒక్క రూపాయికే



రొట్టె,పప్పు లభించేదని కానీ నేటి ఆధిక ధరల కాలంలో కూడా ఒక్క రూపాయికే రెండు,పుల్కాలు,కర్రీ,పప్పు ఒక్క రూపాయికే వెజిటేబుల్ బిర్యాని, ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం అందించడం అంటే చాలా గొప్ప గర్వించ తగ్గ విషయం అని గోళ్ళ రాజేష్ ను ఆర్య వైశ్య నాయకుడు అంటున్నారు ఆర్యవైశ్య నాయకుడు అనే బదులు ఆపద్బాంధవుడు అని చెప్తే బాగుంటుందని అన్నారు. గోళ్ళ రాజేష్ ఏ ఒక్క కులం కోసం పనిచేయడం లేదని అన్ని రకాల కులాల,వర్గాల వారి కోసం గోళ్ళ రాజేష్ సేవా, సహకారాలు అందిస్తున్నారని గోళ్ళ రాజేష్ వ్యాపార నిమిత్తం నంద్యాలలో లేనప్పటికీ కూడా పుట్టిన ఊరికి చేసే సేవ చాలా గొప్పదని గోళ్ళ రాజేష్ కూడా పుట్టిన గడ్డని మర్చిపోలేదని పెద్దలు చెప్పిన విధంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులని, పుట్టిన ఊరిని మరువకూడదని అంటారు అదేవిధంగా ఆయన ఎక్కడో ఉన్నప్పటికి నేడు గోళ్ళ రాజేష్ ఎన్నో రకాల సేవా,సహాయ సహకారాలు నంద్యాలలో అందిస్తూ అందరివాడిలా ముందుకు వెళుతున్నారని రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో రకాల సేవ సహాయ,సహకారాలు నంద్యాల ప్రజలకు అందించబోతున్నారన్న విషయాన్ని తెలియజేశారు. అదేవిధంగా తన వ్యక్తిగత విషయాన్ని మాట్లాడుతూ గతంలో వికలాంగులకు చేసే సేవలో భాగంగా పదిమందిని ఆర్థిక సాయం అడిగితే ఇద్దరూ స్పందించేవారు అని గోళ్ళ రాజేష్ ను ఆర్థిక సహకారం అడిగిన వెంటనే భారత్ వికాస్ పరిషత్ కు 30,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం కేవలం ఫోన్ కాల్ ద్వారానే అందించారు అన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. నేడు పాత్రికేయులను ప్రభుత్వాలు ఆదుకుంటున్నాయో లేదో తెలియదు కానీ గోళ్ళ రాజేష్ మాత్రం పాత్రికేయుల స్థితిగతులను తెలుసుకొని వారికి ఆర్థిక సాయం అందించడం అన్నది చాలా గొప్ప విషయమని వారు తెలిపారు. గోళ్ళ రాజేష్ గడిచిన సంవత్సర కాలం నుండి నంద్యాల నియోజకవర్గంలో ఎన్నో సేవా,సాయ సహకారాలు అందిస్తున్నారని ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా గోళ్ళ రాజేష్ నంద్యాల నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పాత్రికేయులను కూడా ఆర్థికంగా ఆదుకుంటున్నారని గోళ్ళ రాజేష్ కు మన పాత్రికేయులం కూడా ఎల్లప్పుడూ వారికి తోడుగా నిలవాలని గోళ్ళ రాజేష్ నిర్వహించే సేవా కార్యక్రమాలలో మన వంతు పాత్రగా మన మీడియా మాధ్యమాల ద్వారా ఆయా కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసే విధంగా పాత్రికేయులందరం కూడా గోళ్ళ రాజేష్ కు ఎల్లప్పుడూ అండదండగా నిలవాలని ఈరోజు పాత్రికేయులకు ఆర్థికంగా సాకారం అందించిన గోళ్ళ రాజేష్ కు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ రాజేష్ కార్యనిర్వాహకులు సీనియర్ రిపోర్టర్ పట్టణ ఉపాధ్యక్షులు నూర్ బాషా మాట్లాడుతూ పాత్రికేయులు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న విలేకరులు తమ విధులను నిర్వహించుకుంటున్నారని పాత్రికేయులు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను గుర్తించి గోళ్ళ రాజేష్ ని పాత్రికేయులకు కూడా ఆర్థికంగా సహాయం అందించాలని కోరగా గోళ్ళ రాజేష్ వెంటనే సానుకూలంగా స్పందించారని భవిష్యత్తులో కూడా పాత్రికేయులకు మరిన్ని సేవా,సహాయ,సహకారాలు అందించే విధంగా గోళ్ళ రాజేష్ ఎప్పుడు సిద్ధంగా ఉంటారన్న విషయాన్ని తెలియజేశారు. పాత్రికేయులు కూడా తమ సహాయ సహకారాలు గోళ్ళ రాజేష్కు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా పాత్రికేయురాలు ఎలిజిబెత్ రాణి మాట్లాడుతూ మా కష్టాలను గుర్తించి మాకు సహాయం అందిస్తున్న గోళ్ళ రాజేష్ కు అభినందనలు తెలిపారు. ఎవరు తమ కష్టాలను గుర్తించలేదని పాత్రికేయుల కష్టాలను గుర్తించి గోళ్ళ రాజేష్ ఆర్థిక సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వాలు,రాజకీయ నాయకులు వాడుకోవడం కంటే ఆపన్న హస్తం అందిస్తారని ఆశిద్దాం.ఈ కార్యక్రమంలో ప్రింట్,ఎలక్ట్రానిక్,సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.మీడియా ప్రతినిధులు అందరూ గోళ్ళ రాజేష్ కు అభినందనలు తెలిపారు.

# స్వర్ణ గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ చేసిన . ఎంపీడీవో డి .గోపికృష్ణ



**జూపాడుబంగ్లా: మే: 6: (నంది పత్రిక)** మండల పరిధిలోని మండల కేంద్రంలోని గ్రామ స్వర్ణ కార్యాలయంను ఎంపీడీవో డి. గోపికృష్ణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డి. గోపికృష్ణ మాట్లాడుతూ స్వర్ణ గ్రామకార్యాలయంలో అన్ని రకాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అన్ని శాఖల సమన్వయం చేస్తూ స్వర్ణ గ్రామ కార్యాలయం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని విజయవంతం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి ఎప్పటి సమస్యలు అప్పుడే పరిష్కరిస్తూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా జరుగుతున్న సేవలు, బయోమెట్రిక్ అటెండెన్స్, మూమెంట్ రిజిస్టర్, పలు రికార్డులను తనిఖీ చేశారు. జాగ్రత్తగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ ,సచివాలయ ఉద్యోగస్తులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి సెమిస్టర్ ఫలితాలలో కృష్ణశారద డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**పోరుమామిళ్ల మే 6 (నంది పత్రిక):**పోరుమామిళ్ల పట్టణంలోని కృష్ణశారద డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈరోజు విడుదలైన యోగి వేమన యూనివర్సిటీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ప్రదర్శనను కనబరిచి జిల్లా లోనే మంచి ఫలితాలను సాధించారు .వీరిలో బి జెడ్ సి జువాలజీ హానర్స్ లో 10/10 జిపిఏ గ్రేడింగ్ పాయింట్లు సాధించి యూనివర్సిటీ పరిధిలోనే మొదటి ర్యాంకును సాధించిన విద్యార్థిని షేక్ సమ్రీన్ మరియు దుర్గం సుప్రజ 9.25/10 జిపిఏ గ్రేడ్ పాయింట్లను సాధించారని కళాశాల యాజమాన్యం తెలియజేశారు. వీరిని కళాశాల యాజమాన్యం తరఫున కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మరియు కళాశాల ప్రిన్సిపల్ జయప్రద మరియు కళాశాల బోధన సిబ్బంది మరియు వారి తల్లిదండ్రులు అభినందించారు.

# రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి





## సర్వేకు ముందు రైతులకు ముందస్తు నోటీసులు అందజేయాలి

## నిర్దేశించిన సమయంలోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** జిల్లాలో 5వ దశలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, సర్వే నిర్వహణకు ముందు రైతులకు ముందస్తు నోటీసులు అందజేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. బుధవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో 5వ దశలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సందర్శించి భూమి సరిహద్దుల నిర్ధారణ, భూ సంబంధిత రికార్డుల పరిశీలన, రోవర్ యంత్రం పని తీరు తదితర అంశాలను జేసీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రీ-సర్వే బృందాలు నిర్వహిస్తున్న కొలతల విధానం, సాంకేతిక పరికరాల వినియోగం, భూ వివరాల నమోదు ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతుల భూముల హద్దులు ఖచ్చితంగా నమోదు కావాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడిన జాయింట్ కలెక్టర్...రీ-సర్వే ప్రక్రియకు సంబంధించిన నోటీసులు మీకు అందాయా?, భూ సర్వే తేదీలు మరియు వివరాలు ముందుగానే తెలియజేస్తున్నారా?, అధికారులు మీ సందేహాలకు సమాధానాలు ఇస్తున్నారా? వంటి అంశాలపై ఆరా తీశారు. రైతులకు పూర్తి సమాచారం అందేలా చూడాలని, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియ వల్ల భూ వివాదాలు తగ్గి రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. భూముల సరిహద్దులు శాస్త్రీయ పద్ధతిలో నమోదు కావడం ద్వారా భవిష్యత్తులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నవీకరిస్తోందని తెలిపారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామ పరిధిలో మొత్తం 7,157 ఎకరాల భూమి ఉండగా, సుమారు 2,300 మంది రైతులు ఉన్నారని అధికారులు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. గ్రామంలో రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.రీ-సర్వే ప్రక్రియకు సంబంధించిన రైతుల ఈ-కేవైసీ నమోదు కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించి, ప్రతి అర్హత రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని జేసీ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, సర్వే సిబ్బంది, గ్రామస్థులు, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జొన్నల కొలుగోలు రవాణా సమస్యలపై సివిల్ సప్లై డిఎం గారి తో సమావేశం.



**నంది పత్రిక గడివేముల** ఈరోజు గడివేముల మండల కార్యాలయంలో జొన్న కొనుగోలు రవాణా సమస్యలపై రైతులతో సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ అశ్వర్ధ నారాయణ నాయక్ మరియు మార్క్ ఫెడ్ సిబ్బంది చర్చించడం జరిగింది. జొన్నల కొనుగోలు రవాణా సమస్యలను రెండు రోజుల లోపు పరిష్కరిస్తామని సివిల్ సప్లై డిఎం గారు హామీ ఇవ్వడం జరిగింది.వ్యవసాయ శాఖ సిబ్బంది జొన్నల కొలుగోలు రిజిస్ట్రేషన్స్ ఇదివరకే పూర్తి చేయడం జరిగింది. జొన్నల కొనుగోలును మార్క్ ఫెడ్ సిబ్బంది చేస్తారు కావున జొన్న కొనుగోలులో ఏమైనా సమస్యలు ఉంటే మార్క్ ఫెడ్ ప్లాంట్ మేనేజర్ అనూష మరియు మార్క్ ఫెడ్ సిబ్బందిని సంప్రదించవలసినదిగా రైతులను కోరుచున్నాము. ఈరోజు ఈ కార్యక్రమానికి టీడీపీ మండల కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి .నాయకులు, రైతులు, సివిల్ సప్లై సిబ్బంది,మార్క్ ఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# " సమాధాన్ సమరోహ్ - సుప్రీంకోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ "



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.** ...సమాధాన్ సమరోహ్( దేశవ్యాప్తంగా మధ్యవర్తిత్వ తీర్పు మరియు వివాదాల సామరస్యం కోసం సుప్రీంకోర్టు చర్య) -2026 సుప్రీంకోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జి. కబర్ధి బుధవారం తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ఆగస్టు 21, 22, 23 తేదీల్లో సుప్రీంకోర్టులో పెండింగ్ ఉన్న కేసుల సెటిల్మెంట్ కొరకు జరుగుతుందని కక్షిదారులు తమ చెక్ బౌన్స్ కేసులు, ప్రమాదాలకు సంబంధించిన క్లైములు, భూ సేకరణ సమస్యలు, తదితర కేసులను ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో సెటిల్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టులో కేసులు పెండింగ్ ఉన్న కక్షి దారులు ఎవరైనా వారి కేసులను పరిష్కరించుకోవడానికి ఆన్లైన్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఫిర్యాదుదారులు మరియు కక్షి దారులు వారి అంగీకారంతో వారి న్యాయవాదులతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కర్నూలు వారు నిర్వహించే సెటిల్మెంట్ సమావేశాలకు ప్రత్యక్షంగా గాని వర్చువల్ గా గాని హాజరు కావచ్చు అని తెలిపారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 15100, 08518-248828కు ఫోన్ చేయాలని కోరారు.

# యువత నైపుణ్యాలు పెంచుకుంటే అవకాశాలు అందివస్తాయి

## -సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్.

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు వారి ఆధ్వర్యంలో సర్వోదయ ఐటిఐ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం - ఉపాధి అవకాశాలు అనే అంశం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో సెట్కూర్ సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ

ప్రపంచం వేగంగా మారుతోందని,ఈ మారుతున్న కాలంలో కేవలం డిగ్రీలు కలిగి ఉండటం మాత్రమే సరిపోదని నిజమైన విజయం సాధించాలంటే నైపుణ్యాలు ఉండాలన్నారు. నైపుణ్యాలు అంటే కేవలం ఉద్యోగానికి సంబంధించిన సామర్థ్యం మాత్రమే కాదని అవి మన ఆలోచనలను, మన ప్రవర్తనను, మన పనితీరును, మన భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి అన్నారు.యువతకు అపారమైన శక్తి ఉంది. ఆ శక్తిని సరైన దిశలో వినియోగించగలిగితే, ఏ అడ్డంకీ పెద్దది కాదు. ఒక యువకుడు లేదా యువతి నిరంతరం నేర్చుకునే మనస్తత్వాన్ని పెంచుకుంటే, వారు జీవితంలో ఏ రంగంలోనైనా విజయం సాధించగలరని తీయియచేశారు. కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, బృందంగా పనిచేయగలగడం వంటి నైపుణ్యాలు ఈరోజు అత్యంత అవసరం అని వివరించారు. ఈ రోజుల్లో కంపెనీలు, సంస్థలు, ప్రభుత్వ రంగాలు కూడా "ఏం చదివారు?" అన్నదానితో పాటు "ఏం చేయగలరు?" అన్నదానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు.నైపుణ్యాలే మన ఆయుధం, ఆత్మవిశ్వాసమే మన బలం, కృషే మన విజయానికి మార్గం అని వివరించారు.సైకాలజిస్ట్ శ్రీమతి జ్యోతిర్మయి మాట్లాడుతూ యువత ముందుగా తమలోని బలహీనతలను గుర్తించి, వాటిని బలాలుగా మార్చుకోవాలన్నారు. మొబైల్ ఫోన్‌ను వినోదం కోసం మాత్రమే కాకుండా, నేర్చుకోవడానికి, కొత్త స్కిల్స్ సంపాదించడానికి, ఆన్‌లైన్ కోర్సులు చేయడానికి ఉపయోగించాలని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవరత్నం, సెట్కూరు సిబ్బంది నిదీశ్,మౌలాలి మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



# వాసు స్కూల్ విద్యార్థులు ఎం జె పి కి ఎంపిక....



**బేతంచెర్ల మే6 ( నందిపత్రిక )...**నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో గల శ్రీ వాసు విద్యానికేతన్ యుపి స్కూల్ విద్యార్థులు ఆరుగురు ఎం జె పి వివిధ పాఠశాలలకు ఎంపికయ్యారు. ఈ. మనస్విని డోన్, పి, మైథిలి పాణ్యం, ఎస్. శ్రీవిద్య ఆళ్లగడ్డ, ఎస్. లక్ష్మీ తులసి డోను, ఎస్. అరవిందు బనగానపల్లె, యు .మణికుమార్ శ్రీశైలం తదితర ఎం జె పి పాఠశాలలకు విద్యార్థులు ఈ ఎంపిక కావడంతో పాఠశాల కరస్పాండెంట్ డి. లక్ష్మీదేవి మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్యుమరేటర్లకు కిట్లు పంపిణీ...

## తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్



**జూపాడుబంగ్లా: మే: 1: (నంది పత్రిక)** జనగణన కార్యక్రమం విజయవంతం నిర్వహించేందుకు అవసరమైన కిట్లను బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఎన్యుమరేట్లకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ ఖచ్చితమైన సమాచారం సేకరణకు ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి సమగ్ర వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

# రేపటి నుండి ఎల్ఆర్ఎస్ మేళా

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**రెండు రోజుల పాటు కౌన్సిల్ హాల్లో నిర్వహణ**

**ఫీజు చెల్లింపు, పత్రాల సమర్పణతో వెంటనే అప్రూవల్ ప్రొసీడింగ్స్**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు ప్రక్రియ పూర్తి చేసుకునేందుకు కర్నూలు నగరపాలక సంస్థ ప్రత్యేకంగా "ఎల్ఆర్ఎస్ మేళా"ను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఫీ-ఇంటిమేషన్ ఉన్న దరఖాస్తుదారులు ఫీజు చెల్లించిన వెంటనే అప్రూవల్ ప్రొసీడింగ్స్ పొందవచ్చని, షార్ట్‌ఫాల్ ఉన్న వారు అవసరమైన పత్రాలు సమర్పించి, ఫీజు చెల్లించిన వెంటనే అప్రూవల్ ప్రొసీడింగ్స్ పొందవచ్చని పేర్కొన్నారు. ఈ మేళాకు పట్టణ ప్రణాళిక అధికార యంత్రాంగం, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలు హాజరవుతున్నారు. గురు, శుక్రవారల్లో రెండు రోజుల పాటు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో గురు, శుక్రవారాల్లో ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు.

# శభాష్.. ప్రణీతమ్మ.

**బ్లాక్ స్పాట్‌ను అందంగా తీర్చిదిద్దడంపై**

**కమిషనర్ ప్రశంసలు**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగరంలోని చెన్నమ్మ సర్కిల్ నుండి ముజఫర్ నగర్ వెళ్లే రహదారిలో ఉన్న ఒక బ్లాక్ స్పాట్‌ను అందంగా తీర్చిదిద్దడంపై నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్థానిక ఇంచార్జి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఎంజల్ ప్రణీతను అభినందించారు. బ్లాక్ స్పాట్ వద్ద కంచె ఏర్పాటు చేసి, మొక్కలు, బల్లలు, స్వచ్ఛ సర్వేక్షన్‌కు సంబంధించిన మార్గదర్శకాలు, సూచనల బ్యానర్లు, అలాగే నీడ కోసం గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించారు. దీంతో బుధవారం అక్కడికి వెళ్లిన కమిషనర్ 'శభాష్ అమ్మా!' అంటూ ఎంజల్ ప్రణీతకు కితాబిచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య పర్యవేక్షక యంత్రాంగం బ్లాక్ స్పాట్‌ను తీర్చిదిద్దిన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి ఒక్కరూ తమ తమ పరిధిలో వినూత్న ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు స్వీయ నిర్ణయాలతో తనదైన శైలిలో పనితీరు కనబరచాలని తాను మొదటి నుంచి చెబుతున్నానని, బాగా పనిచేసే వారికి ప్రోత్సహిస్తామని తెలిపారు. కాగా అంతకుముందు కమిషనర్ కల్లూరు ప్రాంతంలోని వివిధ ప్రాంతాల్లో, బుధవారపేటలో పారిశుద్ధ్య తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్ విభాగాల్లో సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ.



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గారు నేడు ఆసుపత్రిలోని వివిధ ఆపరేషన్ థియేటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శస్త్రచికిత్సల నిర్వహణ, అక్కడ ఉన్న సౌకర్యాలు మరియు రోగుల భద్రతా ప్రమాణాలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అక్కడ ఉన్న రోగులను పలకరించి అందుతున్న మెరుగైన వైద్య సేవల గురించి ఆరా తీసారు. ఆపరేషన్ థియేటర్లలో ఉన్న వైద్య పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని తనిఖీ చేశారు. అత్యాధునిక యంత్ర పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఆపరేషన్ థియేటర్ లలో ఇన్ఫెక్షన్లు సోకకుండా తీసుకుంటున్న జాగ్రత్తలపై ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించారు. శానిటేషన్ మరియు స్టెరిలైజేషన్ ప్రక్రియలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు పద్మజ డిప్యూటీ . పద్మజ వెంకట రమణ , ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారులు, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి భాయ్ మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# రెవెన్యూ సమస్యలకు గ్రామాల్లోనే పరిష్కారం కోసం ఒక నెల ఒక గ్రామం - నాలుగు పర్యటనలు కార్యక్రమం ప్రారంభం

**జిల్లాలో రేపటి గురువారం**
**నుంచే ఈ కార్యక్రమం**
**అమలుకు శ్రీకారం**
**గ్రామాలను 'రెవెన్యూ ఫిర్యాదుల**
**రహిత గ్రామాలు'గా మార్చడమే**
**ఈ కార్యక్రమం లక్ష్యం**
**ఈ కార్యక్రమాన్ని**
**సద్వినియోగం చేసుకోవాలని**
**ప్రజలకు విజ్ఞప్తి**
**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** గ్రామాలను 'రెవెన్యూ ఫిర్యాదుల రహిత గ్రామాలు'గా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక నెల - ఒక గ్రామం - నాలుగు పర్యటనలు కార్యక్రమం అమలు చేస్తోందని, జిల్లాలో ఈ కార్యక్రమం రేపటి గురువారం నుంచే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో భూసమస్యలను సత్వరంగా, నాణ్యమైన పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తయిన గ్రామాలు లేదా భూ సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తహసిల్దార్, ఎంపీడీవో, ఏఈ పిఆర్, ఏఈ హౌసింగ్, ఏ ఈ జల వనరుల శాఖ, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, ఎండోమెంట్స్, అటవీ శాఖ తదితర మండల స్థాయి అధికారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా మొదటి గురువారం ప్రజల నుండి వినతులను స్వీకరించడంతో పాటు ప్రభుత్వ భూములను పరిశీలించడం, విచారణలు చేపట్టడం, నోటీసులు అందచేయడం వంటి ప్రక్రియలను నిర్వహించాలని తెలిపారు. రెండవ గురువారం మొదటిసారి స్వీకరించిన అర్జీలను పరిష్కరించడం, కొత్తగా వినతులు తీసుకోవడం చేయాలన్నారు. గురువారం గత రెండు గురువారాల్లో స్వీకరించిన వినతుల పరిష్కారం గురించి, విచారణలు, ఉత్తర్వుల గురించి ప్రజలకు తెలియపరచడం చేయాలన్నారు. నాలుగవ గురువారం గత మూడు గురువారాల్లో ఏమేమి సమస్యలను పరిష్కరించారన్న వివరాలను గ్రామ సభ నిర్వహించి ప్రజలకు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఒక నెల- ఒక గ్రామం- నాలుగు పర్యటనలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వితంతువులకు ఆర్థిక సహాయం

**స్టార్ యూత్ అసోసియేషన్ సేవల ప్రశంసనీయం**



**వెలుగోడు, మే 6 (నంది పత్రిక):** స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సీడ్ ఎడ్యుకేషనల్ & ఎకనామిక్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి సహకారంతో వితంతువులకు ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమం వెలుగోడులో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా స్టార్ యూత్ అసోసియేషన్ ప్రతినిధి సయ్యద్ చిన్న హసన్ మాట్లాడుతూ, ఈ సేవా సంస్థ 2014 ఫిబ్రవరిలో ప్రారంభించామని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన చిన్న వయస్సు వితంతువుల పిల్లలు మరియు అనాథ పిల్లల విద్య కోసం ఈ ఆర్థిక సహాయం అంద చేస్తున్నామని చెప్పారు. గత 12 సంవత్సరాలుగా నిరంతరంగా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి అన్నారు, ఇప్పటివరకు 46 మంది పేద వితంతువులకు సుమారు రూ.45,19,000 ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. ప్రస్తుత ఏప్రిల్ 2026 నుండి కొత్తగా 18 మంది వితంతువులను చేర్చడంతో, మొత్తం 34 మంది లబ్ధిదారులకు నెలకు ఒక్కొక్కరికి రూ.1,000 నుండి రూ.3,000 వరకు, మొత్తం రూ.63,000లను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయం పొందుతున్న వితంతువులు, అనాథ పిల్లల సంరక్షకులు, అలాగే సిబ్బంది కే. ఖాదర్ వలి, లక్ష్మి పాల్గొన్నారు.

# జనగణనను పక్కాగా నిర్వహించాలి

**- తహసిల్దార్ ఉమారాణి,ఎంపిడిఓ మేరీ**



**కొత్తపల్లి - నంది పత్రిక:** సచివాలయ, రెవెన్యూ సిబ్బంది గ్రామాలలో జనగణను పక్కాగా నిర్వహించాలని తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరిలు సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయం నందు' సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో జనగణనను సిబ్బంది. ఇంటింటికి వెళ్లి కుటుంబ, వ్యక్తిగత వివరాలను ఆన్లైన్ నందు తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. కుటుంబాలలో ఏమేమి ఉన్నాయి, ఏమిలేవు అని నిర్ధారణ చేసుకొని సర్వే చేయాలన్నారు. అదేవిధంగా ఇళ్లదగ్గరకు వెల్లే ఎమ్యురేటర్లకు గుర్తింపుకార్డులు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో డీప్యూటీ తహాసీల్దార్లు పెద్దన్న, అరుణ, డీప్యూటీ ఎంపీడీఓలు సుబ్బారావు, కే.పీ.ఆర్ శర్మ. సూపర్ వైజర్లు తదితరలు పాల్గొన్నారు.

# ఏ ఏడాదిలోని పనులు అప్పుడే పూర్తిచేయాలి

**-100 శాతం పనులు పూర్తిచేయాలి**

**- ఏపీఓ విమలమ్మ**



**కొత్తపల్లి - నంది పత్రిక:** ఏ ఏడాదిలోని పనులు గుర్తిస్తామో ఆ ఏడాది లోనే 125 పనిదినాలను పూర్తిచేయాలని ఎన్ఆర్ఆజీఎస్ ఏపీఓ విమలమ్మ సూచించారు. బుధవారం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులను ఈ ఏడాదిలోనే 100 శాతం పూర్తిచేయాలన్నారు. జతధార-జలహారతీ క్రింద మంజూరైన పనులు పూర్తిస్థాయిలో చేయాలన్నారు. ఉపాధి వేతనదారుల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రతి కుటుంబానికి కేటాయించిన 125 రోజుల పనిదినాలను పూర్తిగా కల్పించాలన్నారు. కొత్తపనులను గుర్తించి వేతనదారులకు పనులను అందుబాటులో ఉంచాలన్నారు. ఇచ్చిన టార్గెట్ను పూర్తిచేయని వారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

# వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి

**- వైద్యాధికారిణి గులాబ్షా**

**కొత్తపల్లి - నంది పత్రిక:** గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యశాఖ సిబ్బంది అందించే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి గులాబ్షా అన్నారు. బుధవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో 104 వాహనం ద్వారా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 104 సంచారచికిత్స ద్వారా ప్రజలకు దగ్గు, జ్వరం, టీబీ, షుగర్, నొప్పులు, మలేరియా, జలుబు, ఇతర వ్యాధులను మెరుగైనా వైద్యసేవలు అందుతున్నాయన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం' సరిత, ఆశావర్కర్లు, తదితరులు ఉన్నారు



# గ్రామస్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందం

**"వన్ మంత్‌వన్ విలేజ్‌ఫోర్ విజిట్స్"**
**కార్యక్రమం అమలు**
**ప్రతి గురువారం ఒకే గ్రామంలో**
**అధికారులు పర్యటనలు**
**నాలుగు విడతల్లో సమస్యల స్వీకరణ**
**నుంచి పరిష్కారం వరకు చర్యలు**
**రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి**
**సారించాలి**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, మే 06(నంది పత్రిక):-** ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, వేగవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా రెవెన్యూ సంబంధిత సమస్యలను గ్రామస్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా "వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద ప్రతి గురువారం రోజున ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, అదే గ్రామాన్ని నెలలో నాలుగు వారాల పాటు అధికారులు సందర్శించాలని కలెక్టర్ సూచించారు. ఈ బృందంలో తహసీల్దార్, ఎంపీడీఓ, వీఆర్ఓ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, పంచాయతీరాజ్ విభాగం ఏఈ, సాగునీటి శాఖ అధికారులు, అవసరమైతే అటవీ శాఖ అధికారులు పాల్గొని గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు తక్షణ సేవలు అందించడం, పెండింగ్ ఫిర్యాదులను తగ్గించడం, వివాదరహిత గ్రామాల నిర్మాణం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండలంలో ప్రతి నెల ఒక రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు విడతలుగా కార్యక్రమాన్ని అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి విడతలో గ్రామంలో ఫిర్యాదుల స్వీకరణ, రికార్డుల ప్రదర్శన, సాధారణ సమస్యల పరిష్కారం చేపట్టాలి. రెండో విడతలో ఫీల్డ్ స్థాయి పరిశీలనలు నిర్వహించి వినతులపై విచారణ చేయాలి. మూడో విడతలో సమస్యల పరిష్కారం, ఆదేశాల జారీ, మ్యూటేషన్లు వంటి చర్యలు తీసుకోవాలి. నాలుగో విడతలో గ్రామ సభ నిర్వహించి పరిష్కరించిన అంశాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. భూమి హక్కుల నమోదు, వెబ్‌ల్యాండ్ సమస్యలు, సర్వే నంబర్లలో పొరపాట్లు, సరిహద్దు వివాదాలు, మార్గ హక్కుల సమస్యలు, కుటుంబ భూ వివాదాలు, ఆక్రమణలు, ఖాతా మార్పిడి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అందిన అన్ని ఫిర్యాదులను పీజీఆర్ఎస్‌లో నమోదు చేసి, సమయపాలనతో పరిష్కరించాల్సిందిగా సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో గ్రామస్థాయిలోనే సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని, ప్రతి వారం కార్యక్రమ పురోగతిని స్వయంగా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదుల నమోదు, పరిష్కారాన్ని ట్రాక్ చేస్తూ పారదర్శకతను మరింత పెంచుతామని పేర్కొన్నారు. మే 2026 నుండి ప్రతి నెల మొదటి నుండి నాలుగవ గురువారాల వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తూ, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. నిరంతర పర్యవేక్షణతో పారదర్శక పాలన అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పరిశుభ్రతఅనేది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక సామూహిక బాధ్యత

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**ఉండిబ్యూరో చీఫ్ మే 6,నంది పత్రిక** జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం, ప్రజల్లో శుభ్రతపై విస్తృత అవగాహన పెంపు దిశగా “స్వచ్ఛ పదం కార్యక్రమం”ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం ఉండి గ్రామం నుంచి వేంద్రం వెళ్లే దారి కాలవ గట్టు ప్రాంతంలో నిర్వహించిన స్వచ్ఛ పదం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చెత్తను తొలగిస్తూ పరిసరాలను శుభ్రపరిచారు. అధికారులు, స్థానిక ప్రజలు, సిబ్బందితో కలిసి శుభ్రత కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి బుధవారం జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. పరిశుభ్రత అనేది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక సామూహిక బాధ్యత కూడా అని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రత్యేకంగా పాఠశాలలు, కాలనీలు, గ్రామాల్లో శుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, యువత, విద్యార్థులు, మహిళా సంఘాలు ముందుండి పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా పర్యావరణ పరిశుభ్రత, ప్రజారోగ్యం, మరియు సామాజిక బాధ్యతాభావాన్ని పెంపొందించడాన్ని లక్ష్యంగా పెట్టడం జరిగిందన్నారు. వ్యక్తిగత మరియు సామూహిక పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కార్యాలయాలను శుభ్రంగా ఉంచడం, చెత్తను తడి, పొడిగా వేరు చేసి సరైన నిర్వహణ చేయడం, రీసైక్లింగ్ పద్ధతులను ప్రోత్సహించడం, పరిశుభ్రత ద్వారా వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం ద్వారా సమాజంలో శుభ్రతపై మంచి అలవాట్లు పెంపొందించి, ఆరోగ్యకరమైన మరియు సురక్షిత వాతావరణాన్ని ఏర్పరచడం ముఖ్య ఉద్దేశ్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వై.దోసిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి సి.ఎస్.వి. రెడ్డి, తహసిల్దార్ నాగార్జున, పంచాయతీ సెక్రటరీలు జె.వి.టి. నాయుడు, ఎన్.వి. రామ్మోహన్, జి.శివ, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# వివాహ వేడుకల్లో పాల్గొన్న అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన బాలరాజు లక్ష్మీదేవి కనిష్ట పుత్రిక శివలక్ష్మి నాగ వంశీకృష్ణ వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రజక. చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం కేసి కెనాల్ కట్ట దగ్గర నందు వివాహ కార్యక్రమంలో అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో మెలగాలని ఆకాంక్షించారు. తధానంతరం వివాహానికి హాజరైనటువంటి బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు అతిథులకు వివిధ రకాల వంటకాలతో కనివిందు చేశారు. ఆయనతోపాటు నాగయ్య, మదిలేటి, జిలేబి, మహేష్, మదిలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** ఐ ఎన్ టి యు సి కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. బుధవారం కళా వెంకట్రావు భవనం జిల్లా ఐఎన్టీయూసీ కార్యాలయం నందు చిన్న టేకూరు హమాలి వర్కర్స్ తో సర్వసభ్య సమావేశం బి బతుకన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో బతుకన్న మాట్లాడుతూ మీరందరూ ఐకమత్యంతో ఉంటే ఎంత జటిలమైన సమస్య అయినా పరిష్కరించుకోవడానికి మనకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. చిన్నటేకూరు నుండి వచ్చిన హమాలి యూనియన్ ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ లక్ష్మన్న మాట్లాడుతూ మీరందరూ ఐక్యతతో పని చేయండి. పని విషయంలో కాంట్రాక్ట్ కు అనుకూలంగా వారి పనులు నిలబెట్టకుండ పని చెయ్యాలనీ వారు బాగుంటేనే మనం బాగుండేది అని తెలియపరిచారు. మరియు ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్ నంద్యాల ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ పాల్గొన్నారు. ఆ తర్వాత 60 మందికి ఐఎన్టీయూసీ హమాలి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.

# మే 7న అల్లూరి వర్ధంతి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ చదలవాడ నాగరాణి





### అల్లూరి102 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం బ్యూరో చీఫ్ మే 6నంది పత్రిక** భీమవరం జె.పి. రోడ్డులోని అమరవీరుడు అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహం వద్ద మే 7న నిర్వహించనున్న అల్లూరి 102వ వర్ధంతి వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం పరిశీలించారు. ఉద్దరాజు ఆనంద్ ఫౌండేషన్ మరియు అల్లూరి సీతారామరాజు సేవా సమితి ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సుమారు రూ.25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆధునిక సదుపాయాలు అయిన డిజిటల్ స్క్రీన్, అలంకరణ లైటింగ్, ఆకర్షణీయమైన వాటర్ ఫౌంటెన్, మినరల్ వాటర్ ప్లాంట్ వంటి సదుపాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఏర్పాటును సవివరంగా పరిశీలిస్తూ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు మరియు నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం, ముఖ్యంగా మన్యం ప్రాంత ప్రజల హక్కుల కోసం అమరవీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం, త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. అల్లూరి చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి మార్గదర్శకమని, యువత ఆయన స్ఫూర్తితో దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అల్లూరి 102వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళు లర్పించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ అధ్యక్షులు ఉద్దరాజు విశ్వనాథరాజు, కార్యదర్శి కంతేటి వెంకట్రాజు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సభ్యులు గాదిరాజు సుబ్బరాజు, చేకూరి ఝాన్సీ లక్ష్మి, నందమూరి రాజేష్, కడలి వెంకటేశ్వరరావు, అల్లు శ్రీనివాసు, మైలబత్తుల ఐజాక్ బాబు, టివివి ప్రసాద్, సత్యనారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ విగ్రహం ముందు చలివేంద్రం తొలగించాలి కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణమే కలెక్టర్ కార్యాలయం దగ్గర మహాత్మా గాంధీ విగ్రహం ముందు ఉన్న చలివేంద్రాన్ని తొలగించాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత కోరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్నూలు కలెక్టర్ కార్యాలయం దగ్గర మూడు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని, మహాత్మా గాంధీ విగ్రహం ముందు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తొలగించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయం ముఖ ద్వారం దగ్గర జిల్లా పర్యటక శాఖ చలివేంద్రం ఏర్పాటు చేస్తే, పుల్లారెడ్డి స్వీట్ సెంటర్ ఎదురుగా స్వచ్ఛంద సంస్థ మరో చలివేంద్రం ఏర్పాటు చేసిందని, అక్కడే మహాత్మా గాంధీ విగ్రహం ఎదురుగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చలివేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏముందని, తక్షణమే మాత్మ గాంధీ ముందు ఉన్న చలివేంద్రాన్ని తొలగించాలని కోరారు.

# నిషేధిత భూముల జాబితా 22ఎ కేసుల పరిష్కారానికి రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి ఆధారాలతో విచారణకు హాజరు కావాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు



**బీమవరం బ్యూరో చీఫ్ మే 6నంది పత్రిక** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఛాంబర్‌లో బుధవారం పీజీఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాల భాగంగా అందిన భూ వివాదాల పరిష్కారంపై ప్రత్యేక విచారణ నిర్వహించారు. ఈ విచారణను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా నిర్వహించారు. సంబంధిత మండల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని కేసులను సమగ్రంగా పరిశీలించారు. నేటి విచారణలో మొత్తం 15 (22-ఏ) కేసులను పరిశీలించగా, అందులో 7 కేసులు పూర్తిగా పరిష్కరించబడ్డాయి. ఒక కేసు తిరస్కరించబడగా, మిగిలిన 7 కేసులు అవసరమైన పత్రాలు సమర్పించకపోవడంతో వచ్చే వారానికి వాయిదా వేయబడినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా నిషేధిత భూముల జాబితాలో నమోదై ఉన్న భూములకు సంబంధించిన సమస్యలు రైతులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడం ద్వారా భూముల రిజిస్ట్రేషన్ సులభతరం కావడంతో పాటు, రైతులు తమ ఆర్థిక అవసరాల కోసం భూములను వినియోగించుకునే అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. 22-ఏ కేసుల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, జిల్లాలో ప్రతివారం ప్రత్యేక విచారణ నిర్వహిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. రైతులు తమ కేసులకు సంబంధించిన అన్ని పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకుని హాజరవడం ద్వారా కేసుల పరిష్కారం వేగవంతం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు మరియు అర్జీదారులు పాల్గొన్నారు.

## కాల్వలనాగరం రిజర్వ్ ఫారెస్ట్ భూములపై సుప్రీం కీలక తీర్పు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం కాల్వలనాగరంలోని రిజర్వ్ ఫారెస్ట్ భూములపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 600 ఎకరాల భూమిపై దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. రెవెన్యూ రికార్డులు కేవలం పన్నుల వసూలుకే అని స్పష్టం చేసింది. అవి యాజమాన్య హక్కులను కల్పించవని పేర్కొంది.

# మే 7, 8 తేదీలలో రాష్ట్ర సచివాలయంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్

### కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

### హాజరుకానున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం బ్యూరో చీఫ్ మే 6నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన మే 7, 8 తేదీలలో రెండు రోజుల పాటు రాష్ట్ర సచివాలయం ఐదవ బ్లాక్‌లో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు సమావేశాలు జరుగనున్నాయి. జిల్లాల అభివృద్ధి, పరిపాలనలో సమర్థత, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ఈ సమావేశం కీలకంగా నిలవనుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశాలు నిర్వహించిన నేపథ్యంలో ఈ కలెక్టర్ల కాన్ఫరెన్స్ మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను పెంచడం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతమైన అమలు, ప్రజలకు అందుతున్న సేవల మెరుగుదల లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించబడుతోంది.

**మొదటి రోజు (మే 7) ముఖ్యాంశాలు:** స్వర్ణాంధ్ర పది సూత్రాలు అమలు పురోగతి, జిల్లాల వారీగా జీఎస్‌డీపీ (+ూణూ) వృద్ధి, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు స్థితి, ప్రజల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, పెట్టుబడులు పెట్టిన సంస్థల గ్రౌండింగ్ స్థితి, ఫైళ్ల క్లియరెన్స్ ప్రక్రియ వేగవంతం, ఆర్టీజీఎస్ వ్యవస్థ పనితీరు, పలువురు జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల్లో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను ప్రజెంట్ చేయనున్నారు. రెండో రోజు (మే 8) ముఖ్యాంశాలు: సంజీవని కార్యక్రమం, సమ్మర్ యాక్షన్ ప్లాన్, సూపర్ సిక్స్ పథకాల అమలు, సంక్షేమ పథకాల సమీక్ష, రెవెన్యూ మరియు ఆదాయార్జన శాఖల పనితీరు, విద్య మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, శాంతి భద్రతలపై సమీక్ష. రెండవ రోజు భోజన విరామం అనంతరం జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో సమావేశమై భద్రతా అంశాలపై చర్చించనున్నారు. ఈ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పరిపాలనలో సమన్వయం పెరగడం, జిల్లాల అభివృద్ధికి దిశానిర్దేశం లభించడం, ప్రజా సేవల మెరుగుదలకు మార్గదర్శకాలు రూపొందించడం మైలురాయిగా నిలుస్తాయి..



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**సిరివెళ్ల.(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన బాలరాజు లక్ష్మీదేవిల కనిష్ట పుత్రిక శివలక్ష్మి వివాహ వేడుకకు బుధవారం నాడు ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సుబ్బ సత్యనారాయణ, దూదేకుల గురప్ప, దస్తగిరి, లత పామిడి సావళి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# చెత్తాచెదారంతో ఉన్న ఖాళీ స్థలాలకు నోటీసులు ఇచ్చి శుభ్రం చేయించండి.

### స్కూటర్ పై తిరుగుతూ పారిశుధ్య పనులు పరిశీలించిన ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.

**తిరుపతి బ్యూరో చీఫ్ మే 6నంది పత్రిక** నగరంలో చెత్తాచెదారంతో ఉన్న ఖాళీ స్థలాలకు నోటీసులు ఇచ్చి శుభ్రం చేయించాలని, లేకుంటే జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అధికారులు, సిబ్బందితో కలసి వెళ్లి పరిశీలించారు. కొన్ని ప్రాంతాలకు ఇంచార్జి కమిషనర్ స్వయంగా స్కూటర్ పై వెళ్లి పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో చెత్తచెదారం వేయడం వలన అపరిశుభ్రంగా ఉందని తెలిపారు. దీంతో దోమలు పెరిగి, అపరిశుభ్రతతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే శుభ్రం చేయాలని స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, లేదా జరిమానాలు విధించి శుభ్రం చేయించాలని అధికారులకు సూచించారు. డ్రైనేజి కాలువల్లో చెత్త నిలబడకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. అక్రమ నిర్మాణాలను ముందే గుర్తించి అడ్డుకోవాలని, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. ఇంచార్జి కమిషనర్ వెంట ఆరోగ్య శాఖ అధికారులు, ఏసీపీ లు, స్వర్ణ వార్డు కార్యదర్శులు,ఉన్నారు.



## మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను మాత్రమే సాగు చేయాలి: ఏఓ వెంకన్న



**కేసముద్రం, మే 06(నంది పత్రిక):** మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను మాత్రమే రైతుకు సాగు చేయాలని మండల వ్యవసాయాధికారి బి.వెంకన్న రైతులకు సూచించారు. బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయ, మార్కెట్ శాఖ, సహకార శాఖల ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారోత్సవాల సందర్భంగా మండలంలోని రైతులకు సమావేశం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ మార్కెటింగ్ సౌకర్యం ఉన్న ఆయిల్ ఫామ్ పంటల వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు. పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము వాడి భూసారని పెంచుకోవాలని రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు, పాలకవర్గ సభ్యులు చిదురాల వసంత రావు, కొట్టం రాము, అయూబ్ ఖాన్, డిసిసి బ్యాంక్ మేనేజర్ చైతన్య, రైతు సంఘ నాయకులు బొబ్బాల యాకుబ్ రెడ్డి, కార్మిక సంఘ నాయకులు కంచ వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి.



**కేసముద్రం, మే 06(నంది పత్రిక):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల ఆధ్వర్యంలో '99 రోజుల ప్రజాపాలన'లో భాగంగా బుధవారం కేసముద్రం రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త ఎల్.సుహాసిని సేంద్రీయ ఎరువుల ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ రైతులు యూరియా వంటి ఇతర రసాయనిక మందుల వాడకాన్ని తగ్గించాలని కోరారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా వర్మీ కంపోస్ట్, పశువుల ఎరువు, మొక్కల నుండి తీసే నూనెలు, చెక్కలను వాడాలని సూచించారు. నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల నేలలోని సేంద్రీయ కార్బన్ తగ్గిపోతుందని హెచ్చరించారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడటానికి పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఆయిల్ ఫెడ్, ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ పంట మార్పిడిలో భాగంగా ఆయిల్ పామ్, కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. ఏఈఓ డి.రాజేందర్ రైతులకు అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ సబ్సిడీల వివరాలను వెల్లడించారు. ఫామ్ మేనేజర్ స్వాతి యూనివర్సిటీ నుండి విడుదలైన వరి పప్పు దినుసుల రకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఏఈఓలు, ప్రజా ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంగ్రామ సదస్సుకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు.



**కేసముద్రం, మే 06(నంది పత్రిక):** బుధవారం వరంగల్‌లో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సుకు కేసముద్రం నుండి బిఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొనే రైతు సదస్సులో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూ, రైతుకు భరోసాను కల్పిస్తూ రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు బిఆర్ఎస్ కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. రైతు సదస్సుకు తరలివెళ్లిన వారిలో మాజీ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, జాటోత్ హరీష్ నాయక్, మోడెం రవీందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.



## తిరుపతమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**కేసముద్రం, మే 06(నంది పత్రిక):** మండలంలోని అర్పనపల్లి గ్రామంలో తిరుపతమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి బుధవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ వీరస్వామి చేతుల మీదుగా భూమి పూజ చేసి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటమ్మ మాట్లాడుతూ తిరుపతమ్మ అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండి, పాడి పంటలు సంమృద్ధిగా పండి గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆలయ నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంచ రాధిక శ్రీను, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, వార్డు సభ్యులు జగన్, బుచ్చివీరం, అశోక్, సారమ్మ, గ్రామ కారోబార్ కందాల రమేష్, బుడిగబోయిన ఉప్పలయ్య, కామగోని సారయ్య, గందసిరి వెంకటాద్రి, తగురు వెంకటనర్సు, కంచ కట్టయ్య, బానోతు లింగ్యా, జాటోతు బాలు, యాకాంతచారి తదితరులతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాసు సిలిండర్ల పంపిణీ జరగాలి.

### జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ ...



**ఏలూరు,బ్యూరో చీఫ్ మే 6:నంది పత్రిక** జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబర్లో బుధవారం "ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాసు సిలిండర్ల పంపిణీ, ఎల్పీజీ సంబంధిత పలు ముఖ్య అంశాలుపై" సంబంధిత అధికారులు, ఎల్పీజీ అధికార్లు,గ్యాసు ఏజెన్సీ ప్రతినిధులతో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాసు సిలిండర్ల పంపిణీ జరగాలని, ఎక్కడా ఎటువంటి చిన్నపిర్యాదు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్యాసు కనెక్షన్లకు సంబంధించిన వ-ఖ్జ ప్రక్రియ పురోగతి, సిలిశీడర్లు డెలివరీలను ఓటీపీ ద్వారా మరియు ఓటీపీ లేకుండా నిర్వహించే విధానంపై పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆదేశించారు. డెలివరీ బాయ్స్ అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారా, (ఎక్సెస్ అమౌంట్ ), అలాగే వారి సేవా ప్రవర్తనపై ప్రత్యేక ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఏటువంటి ఫిర్యాదు వచ్చినను వెనువెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. రేషన్ కార్డులకు సంబంధించిన సమస్యలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు మరియు పరిష్కారానికి ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. ఎల్పీజీ సంబంధిత పలుముఖ్య అంశాలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎప్పటికప్పుడు పంపిణీపై పరిశీలన చేసుకుని, పూర్తిస్థాయిలో నివేదికలు ఇవ్వాలని అన్నారు. వ-ఖ్జ ప్రక్రియను వేగవంతం చెయ్యాలని, సిలిండరు డెలివరీలు తప్పనిసరిగా ఓటీపీ విధానంలోనే నిర్వహించాలని అన్నారు. డెలివరీ సిబ్బంది ఎటువంటి అదనపు రుసుములు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. రేషన్ కార్డులు సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరా అధికారి ఇ.బాబు విలియమ్స్, అసిస్టెంటు సప్లయ్ ఆఫీసరు వై.ప్రతాప్ రెడ్డి, బిపిసిఎల్ సేల్స్ ఆఫీసరు చాంద్ మండల్, హెచ్పిసిఎల్ సేల్స్ ఆఫీసరరు శ్రీనివాసు, ఐఓసిఎల్ సేల్స్ ఆఫీసరరు వినోద్, ఏలూరు జిల్లా లోని సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్లు, సివిల్ సప్లై ఆర్ఐలు, జిలాలోని గ్యాసు ఏజన్సీలు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు....

# వన్ మంత్ -వన్ విలేజ్- 4 విజిట్స్ ప్రతినెల ఒకగ్రామంలో నిర్వహించేలాచర్యలు తీసుకోవాలి:

### జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు,బ్యూరో చీఫ్ మే, 6 నంది పత్రిక** జిల్లాలో "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమాన్ని ప్రతీ నెల ఒక గ్రామంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమం నిర్వహణపై రెవిన్యూ అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రధానంగా రెవిన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రానికి రూపకల్పన చేసిందన్నారు. మండల తహసీల్దార్లు తమ పరిధిలోని గ్రామాలలో నెలకు ఒక గ్రామంలో వారానికి ఒక రోజు చొప్పున 4 రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించి, ఆ గ్రామంలో సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేలా పనిచేయాలన్నారు. ముందుగా మండల పరిధిలో రెవిన్యూ, ఇతర శాఖలకు సంబందించిన సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాన్ని గుర్తించాలని, రీ సర్వే జరిగిన గ్రామానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈనెల 7వ తేదీ గురువారం ఆ గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను గుర్తించాలని, అనంతరం ఆ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల నుండి రెవిన్యూ, తదితర అంశాలపై వారి సమస్యలకు సంబందించిన వినతి పత్రాలను స్వీకరించి, వాటిల్లో అక్కడికక్కడే పరిష్కరించే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మిగిలిన వినతులను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ఆ గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేట్ భూములు, చెరువులు పరిశీలించాలన్నారు. తదుపరి గురువారం సర్వే రికార్డుల ప్రకారం ఆ గ్రామంలోని భూములు, చెరువులు వంటి వాటిని గుర్తించాలన్నారు. ప్రజలు అందించి ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలను పరిశీలించాలన్నారు. 3వ గురువారం ప్రజల ఫిర్యాదులకు సంబంధించి మ్యుటేషన్, ఆర్ ఓ ఆర్ సవరణలు, తదితర ఫిర్యాదుల పరిష్కారం చర్యలను ఫిర్యాదీదారులకు తెలిజేసి, సంబంధింత ఉత్తరువులను అందించాలన్నారు. 4వ గురువారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి పరిష్కరించిన ప్రజల ఫిర్యాదుల వివరాలను తెలియజేయాలని, పరిష్కార విధానంపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. కోర్ట్ లలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదుల మినహా గ్రామంలో రెవిన్యూ సమస్యలు లేకుండా పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమం అనంతరం ఆ నెలలో సంబంధిత గ్రామంలో సమస్యలు అనేవి లేకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 7వ తేదీ గురువారం నుండి జిల్లావ్యాప్తంగా ప్రతీ మండలంలోనూ ఒక గ్రామంలో ప్రారంభం కావాలన్నారు. "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఏ నెలలో ఏ గ్రామంలో నిర్వహించేది ముందుగానే ప్రజలకు సమాచారం అందించాలని, "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ లు కిషోర్, రమణ, మండలాల తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి.





### ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్, మే 06(నంది పత్రిక):** వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని, ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ గంగారం, మహబూబాబాద్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు. గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, మందుల స్టాక్, సిబ్బంది హాజరు, రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి అందిస్తున్న వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వేసవి నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ వారీగా వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, వేసవి తీవ్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలియపరచాలని, ఓఆర్ఎస్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లాలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, మాత, శిశు మరణాలను తగ్గించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక నిఘా పెట్టి గమనించాలని, హిట్ వే ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా చూడాలని, షెడ్యూలు ప్రకారం వైద్య సేవలను కొనసాగించాలన్నారు. మహబూబాబాద్ మండలం అమనగల్, పర్వతగిరి గ్రామాలలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను సందర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన ప్రకారం కొనుగోలు చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని, ప్రస్తుతం అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున వ్యవసాయ శాఖ అధికారులు రైతులను అప్రమత్తం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్ సిద్ధంగా ఉంచుకోవాలని, త్రాగునీరు, టెంట్, చైర్స్ వైద్య సేవలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొత్తం 213 కేంద్రాల ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు,

జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి తద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు, ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర సంబంధిత విషయాలలో సమస్యలు ఉంటే వెంటనే 7995050789 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, తహశీల్దార్లు బాలకిషన్, రాజేశ్వరరావు, ఎంపీడీవో వైష్ణవి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

### మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ధరలు ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు వచ్చేలా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ విధానం ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ఆయన సూచించారు. బుధవారం సచివాలయంలో రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్ పామ్ కొనుగోళ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి వస్తుందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. రైతులకు లాభసాటిగా ఉండేలా నాణ్యమైన దిగుబడులకు కృషి చేయాలని వారికి స్పష్టం చేశారు. ప్రకృతి సేద్యం విధానంలో వివిధ పంటలను పండించటం ద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# "ఉపాధి హామీ శ్రామికులతో కలిసి మట్టి పని చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**- పెదవేగి మండలం విజయరాయిలో శ్రామికులతో ఆత్మీయంగా మమేకమైన ఎమ్మెల్యే చింతమనేని...**

**- గ్రామ అభివృద్ధిలో శ్రామికుల పాత్ర వెలకట్టలేనిది: దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్..**

**- ఎండల దృష్ట్యా శ్రామికులకు తగిన వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం..**

**పెదవేగి బ్యూరో చీఫ్ మే 6నంది పత్రిక** ప్రజల మనిషిగా, క్షేత్రస్థాయి కార్యకర్తగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మరోసారి తన నిరాడంబరతను చాటుకున్నారు. బుధవారం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో, అలాగే ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామాల్లో పర్యటించిన ఆయన, అక్కడ ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన శ్రామికులను ఆత్మీయంగా పలకరించారు. కేవలం పలకరించడమే కాకుండా, స్వయంగా పార పట్టి శ్రామికులతో కలిసి కాసేపు మట్టి పని చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "గ్రామాల అభివృద్ధిలో, మౌలిక వసతుల కల్పనలో ఉపాధి హామీ శ్రామికుల కష్టం ఎంతో విలువైనదని కొనియాడారు. కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని, శ్రామికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు." ఎమ్మెల్యే స్వయంగా తమతో కలిసి పని చేయడంతో ఉపాధి హామీ శ్రామికులు ఎంతో ఉత్సాహాన్ని పొందారు. తమ కష్టాన్ని గుర్తించి మమేకమైన ఎమ్మెల్యే పై వారు ఆత్మీయంగా కృతజ్ఞతలు తెలిపారు. తీవ్రమైన వేసవి ఎండల దృష్ట్యా శ్రామికుల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు సూచించారు. "వేసవి తాపం వల్ల శ్రామికులు డీహైడ్రేషన్ బారిన పడకుండా పని ప్రదేశాల్లో మంచినీరు, ఇతర అవసరతలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పర్యవేక్షకులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించాలని హితవు పలికారు. "శ్రామికుల మధ్య సామాన్యుడిలా కలిసిపోయి వారు పడుతున్న కష్టాన్ని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చింతమనేని తీరు నియోజకవర్గవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు. -----



## మహిళల భద్రతపై అవగాహన సదస్సు.




**నందికొట్కూరు మే 6( నంది పత్రిక)** నంద్యాల జిల్లా ఎస్పీ సుశీల్ షోరాన్ ఆదేశాలు మేరకు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, మరియు శక్తి టీం ఆధ్వర్యంలో పగిడాల మండల పరిధిలోని ప్రాతకోట గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు డిఎస్పి రామాంజీ నాయక్ హాజరయ్యారు. అనంతరం మహిళలు ఉద్దేశించి డిఎస్పి రామాంజీ నాయక్ మాట్లాడుతూ మహిళల భద్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాల గురించి ఆయన మహిళలకు వివరించారు. శక్తి యాప్, బాల్యవివాహాల నిరోధన, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల పట్ల ప్రజల అప్రమత్తతపై అనుసరించాల్సిన పద్ధతులపై, మహిళల చట్టాలపై మరియు అత్యవసర సమయాల్లో డయల్ నెంబర్స్ 112,181, 1930,1098, వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముచ్చుమరి ఎస్సై నరేంద్ర,ఎంపీడీవో సుమిత్రమ్మ, డిప్యూటీ తాసిల్దార్ మురళి మరియు శక్తి టీం సభ్యులు, గ్రామానికి చెందిన మహిళలు, రైతులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి. మాజీ ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె మే 6నందిపత్రిక**రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం తీవ్రంగా విఫలమయిందని బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి అన్నారుబుధవారం అయన ఇల్లూరు కొత్తపేట గ్రామ శివారులో రైతులతో కలిసి మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమయిందని.రైతులకు పంట సబ్సిడీ,పంట నష్ట పరిహారం కల్పించడం లో ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు ఉందని అన్నారు.రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొంటున్న కూటమి ప్రభుత్వం,రైతులకు ఏమి చేసిందో చెప్పాలన్నారు. నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు గిట్టుబాటు ధర కోసం 3000 కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశారని ఒక్క బనగానపల్లె నియోజకవర్గంలోనే కోట్లాది రూపాయలు పంట నష్టం పరిహారం కల్పించిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వం దని అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుంచి నేరుగా పంట కొనుగోలు చేసిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వంది రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నేరుగా ఎరువులు అందించిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వదని అన్నారు. అయితే నేడు కూటమి ప్రభుత్వంలో ఎరువులు కోసంరైతులు రోడ్డు ఎక్కుతున్నారని ఇది ఈప్రభుత్వం రైతుల పై చూపిస్తున్న శ్రద్ధ అని అన్నారు.కార్యక్రమం లో సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,అంబటి రవి రెడ్డి,వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శులు అందె శ్రీనివాస రెడ్డి, మనోహర్ రెడ్డి,కర్రెద్దుల సుబ్బారెడ్డి,రాఘవ రెడ్డి,సూర కిషోర్ కుమార్, జి.టి వెంకటరామిరెడ్డి, ఎంపిటిసి వెంకట సుబ్బయ్య,మాజీ వార్డు మెంబర్ సూరి ,సెగె కృష్ణారెడ్డి,గోధుల రామసుబ్బారెడ్డి, పోలూరు కృష్ణా,తమ్మడపల్లె సుబ్బారెడ్డి, తమ్మడపల్లె మధు యాదవ్, హాజీ హుస్సేన్, అబ్బాస్ హుస్సేన్,రైతులు,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు...



## విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు కలిసిన మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులునల్లి రాజేష్





**మానవత్వంతో పసికందును రక్షించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు సాంకేతికత (సిసి . కెమెరాలు) సాయంతో తల్లిదండ్రుల గుర్తింపు చిన్నారికి 'త్రినేత్ర'గా నామకరణం చేసిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు**

**విజయవాడ బ్యూరో చీఫ్ మే 6 నంది పత్రిక** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశంలోని బాత్రూంలో అప్పుడే పుట్టిన పసికందును వదిలి వెళ్ళిన ఘటనలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు కృష్ణ లంక పోలీసులు అత్యంత వేగంగా స్పందించి చిన్నారిని రక్షించడమే కాకుండా, వారి తల్లిదండ్రులను గుర్తించి కౌన్సెలింగ్ అనంతరం క్షేమంగా వారి చెంతకు చేర్చారు. దర్యాప్తులో భాగంగా చిన్నారి లభ్యమైన వెంటనే పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డి.సి.పి. కృష్ణ కాంత్ పటేల్ సూచనలతో సౌత్ ఏ.సి.పి. లతాకుమారి పర్యవేక్షణలో కృష్ణ లంక ఇన్స్పెక్టర్ నాగరాజు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలు గా ఏర్పడి నగరంలో ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాలను ఆధారంగా చేసుకుని, ఫుటేజీని నిశితంగా పరిశీలించి, పసికందును వదిలి వెళ్ళిన వారిని గుర్తించి కౌన్సిలింగ్ అనంతరం పాపను సురక్షితంగా తల్లిదండ్రులకు జరిగింది పోలీసుల తక్షణ స్పందన మరియు మానవీయ దృక్పథాన్ని అభినందిస్తూ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ ఇతర నాయకులతో బుధవారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబుని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అణగారిన వర్గాల పట్ల, ఆపదలో ఉన్న వారి పట్ల పోలీసులు చూపుతున్న చొరవను వారు కొనియాడారు. ఈ సందర్భంగా వారు పాపకు పేరు పెట్టమని పోలీస్ కమిషనర్ ని అడుగగా మూడవ కన్నులాంటి సి.సి. కెమెరాల ద్వారా పాప కుటుంబ సభ్యులను గుర్తించడం జరిగినందున మరియు నేర పరిశోధనలో సి.సి. కెమెరాల ప్రాధాన్యతను చాటిచెప్పేలా సదరు పాపకు 'త్రినేత్రి' అని నామకరణం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...."సాంకేతికత కేవలం నేరస్తులను పట్టుకోవడానికే కాదు, ప్రాణాలను కాపాడటానికి కూడా ఉపయోగపడుతుందని ఈ ఘటన నిరూపించింది. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.తెలిపారు. ఈ ఘటనలో తల్లిదండ్రులను గుర్తించి పాపను తల్లిదండ్రుల వద్దకు చేర్చడంలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో డి.సి.పి.శ్రీ కృష్ణ కాంత్ పటేల్ కృష్ణ లంక ఇన్స్పెక్టర్ శ్రీ నాగరాజు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ సదరు పాప కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా బదిలీల ప్రక్రియ

ఉద్యోగుల సౌలభ్యం, సమానత్వం, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ శాఖ పరిధిలో బదిలీల ప్రక్రియను ఎలాంటి వివాదాలకు తావులేకుండా నిర్వహించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఉద్యోగుల బదిలీల ప్రక్రియను సంక్షేమ శాఖ పరిధిలో పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా అమలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి ఆదేశించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆశ్రమ పాఠశాలలు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, దివ్యాంగుల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దూర ప్రాంతాల్లో దీర్ఘకాలం చాలా సేవలందించిన ఉద్యోగులకు వారు కోరుకున్న ప్రాంతాల్లో పోస్టింగులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులు, దంపతులు ఒకే చోట పనిచేసే 'స్పౌస్ కేసులు' వంటి అంశాలను సానుకూలంగా పరిగణించాలని ఆదేశించారు. దుర్భర పరిస్థితుల్లో విధులు నిర్వహించిన వారికి మానవీయ దృక్పథంతో న్యాయం చేయాలని పేర్కొన్నారు. బదిలీలకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి వాటిని ఉద్యోగులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి దశలో డిజిటల్ పద్ధతులను వినియోగించి మానవ జోక్యం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వేగంగా స్పందించాలని ఆదేశించారు. ఎలాంటి ఒత్తిడి లేదా ఇతర వ్యక్తిగత ప్రభావాలు లేకుండా నిష్పాక్షికంగా ప్రక్రియ కొనసాగించాలని స్పష్టం చేశారు. గురుకుల సంస్థల్లో బోధన నాణ్యత దెబ్బతినకుండా అవసరమైన సిబ్బంది సమతుల్యతను కాపాడాలని చెప్పారు. మహిళా ఉద్యోగులు, దివ్యాంగులు, సీనియర్ ఉద్యోగులకు ప్రత్యేక సౌలభ్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గురుకులాల్లో అమలు చేసిన 370 జీవో కారణంగా ఉద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

190 జీవో జారీ చేసినప్పటికీ అమలులో సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ?ఉక్ష 190 జీవో అమలు సాధ్యాసాధ్యాలను సమగ్రంగా పరిశీలించి అమలు చేసేలా కృషి చేయాలన్నారు. ఉద్యోగులకు అన్యాయం జరగకుండా సమతుల్య నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఉద్యోగులు సంతృప్తిగా, మనశ్శాంతితో పనిచేసే వాతావరణం కల్పించడం ద్వారా బోధనలో నాణ్యత మరింత మెరుగవుతుందని

మంత్రి అభిప్రాయపడ్డారు. సంక్షేమ శాఖలో బదిలీల ప్రక్రియను ఆదర్శంగా నిలిచే విధంగా నిర్వహించాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## తమిళనాడులో టీవీకే విజయం పట్ల హర్షం



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 6, నంది పత్రిక** అంబేద్కర్ ఆశయాలతో రాజకీయాలలో ప్రవేశించి టివికే పార్టీని స్థాపించి అనతి కాలంలోనే విజయం సాధించడం పట్ల రాష్ట్ర మాల మహానాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే టివికే పార్టీ అధినేత జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రి పదవి చేపడుతున్న సందర్భంగా ఆయనకు రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు రామోజీ ఇమ్మానియేల్ ప్రత్యేక అభినందనలను తెలియజేశారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద రాష్ట్ర మాల మహానాడు నాయకులు చంద్రశేఖర్, చక్రవర్తి, జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాళ్ళ భాష, బీసీ సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య తదితర సంఘాల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు, రాజేష్, ఇమ్మానియేల్, ప్రభాకర్ దస్తగిరి, ఓబులేసు షాషవలి, బద్రీనాథ్, బ్రహ్మం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాల ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

